ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 30, జులై 2026 | 16 పేజీలు





# దక్షిణ అయోధ్యలో.. దమ్మక్క.. భక్తి వైభవం

- గిరిజన గోవింద నినాదాలతో మారుమోగిన శ్రీరామనగరి
- శ్రీరామ సేవలో పోకల దమ్మక్క స్ఫూర్తి...
- వేలాది భక్తుల ఆధ్యాత్మిక యాత్ర
- కొంగు నృత్యాలు-డోలు వాయిద్యాలు-కోలాటాలతో భక్తి వెల్లువ
- గిరిజన భక్తుల కోసం తొమ్మిది ఆర్టీసీ బస్సులు... సేవాభావానికి నిదర్శనం
- సర్పంచ్ పూనెం కృష్ణ, ముర్ల రమేష్ సేవలకు భక్తుల ప్రశంసలు
- నిత్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న గిరిజన భక్తుల అదృష్టం
- వేదఘోషలు-మంగళ వాయిద్యాల నడుమ ఆధ్యాత్మిక శోభాయాత్ర
- పూలు, పండ్లతో శ్రీ సీతారాములకు విశిష్ట సేవలు
- దమ్మక్క భక్తి చరిత్రకు జీవం పోసిన మహా శోభాయాత్ర
- పురవీధులన్నీ శ్రీరామ నామస్మరణతో మారుమోగిన వేళ
- భద్రాచలం ఆధ్యాత్మిక వైభవానికి మరో స్వర్ణ అధ్యాయం

## ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న భద్రాద్రి

భద్రాచలం, జూలై 29 (ప్రభాతవార్త)

దక్షిణ అయోధ్యగా ఖ్యాతి గాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆషాఢ శుద్ధ పూర్ణిమ సందర్భంగా మరోసారి అపూర్వ ఆధ్యాత్మిక వైభవానికి వేదికైంది. శ్రీరాముని తొలి భక్తురాలిగా ఆరాధించబడే పోకల దమ్మక్క జ్ఞాపకార్థం నిర్వహించిన శోభాయాత్ర మునుపెన్నడూ లేని రీతిలో భక్తి,

8వ పేజీలో...



2వ పేజీలో...



పాలమూరురంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు లైన్ క్లియర్

ఖమ్మం జిల్లాలోని సీతమ్మ ప్రాజెక్ట్ ద్వారా 36.37 టీఎంసీల నీరు నిల్వ చేసి, 6.74 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చు

282.80 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు : మంత్రి తుమ్మల

2వ పేజీలో...

### తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల పర్యావరణ అనుమతులపై సుప్రీం ఇచ్చిన తీర్పుపై

# మంత్రి తుమ్మల హర్షం

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త

తెలంగాణలోని పాలమూరురంగారెడ్డి, సీతమ్మసాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులు పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ తీర్పు తెలంగాణ సాగునీటి రంగానికి ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. ప్రాజెక్టుల పర్యావరణ అనుమతుల అంశంలో ప్రత్యేక చొరవ చూపి కృషి చేసిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి , నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ,

## సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు లైన్ క్లియర్

### పర్యావరణ అనుమతులపై సుప్రీం కోర్టు తీర్పు



అశ్వాపురం,ప్రభాతవార్త,జులై 29

అశ్వాపురం కుమ్మరిగూడెం దుమ్ముగూడెం ఆనకట్ట దిగువ




2వ పేజీలో...

# సస్పెన్షన్లు సరే.. అక్రమ ఆర్ఓఆర్ సంగతేంది?

- భూభారతిలో లేని మాడ్యుల్ ఎలా తెచ్చారో తేల్చాలని హుకుం
- ఏజన్సీలో పార్టేషన్లకు బరితెగించడంపై విస్మయం
- విస్మయం కలిగిస్తున్న ముష్టిబండ వారసత్వం
- ముర్ల సత్యం పాస్‌పుస్తక పునరుద్ధరణకు సాంకేతిక అవరోధాలు
- సమాచార హక్కు చట్ట ఉల్లంఘన
- వివరాలిచ్చేందుకు సాహసించని కార్యాలయం
- గిరిజన సంఘాల ఆధ్వర్యంలో "పిల్" పడనున్నదా

### సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులు ఇక్కడ శిరోధార్యం కాదా.. వాటిని ఇంకెప్పుడు రద్దు చేస్తారు

అశ్వారావుపేట/దమ్మపేట:ప్రభాతవార్త

దమ్మపేట రెవెన్యూ బరితెగింపు ఉదంతం రాష్ట్రస్థాయిలో కాకలు రేపుతున్నది. గతంలో ఇక్కడ ఇలాటి దురాగతాలు మామూలే అయినప్పటికీ., దేనికైనా టైం రావాలంటారు కదా. అదుగో అదే ఇప్పుడు ఇక్కడ దారుణాలకొడిగట్టిన అధికారుల మెడలో తాచుపామై చుట్టుకుంది. నాగుపల్లి.. ముష్టిమండ ఏజన్సీ రెవెన్యూ గ్రామాల్లో సాగిన అవినీతి పై సిసిఎల్ఏ తీవ్రంగా స్పందిస్తున్నట్లు తెలిసింది.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మంత్రి పొంగులేటి

- దశలవారీగా ప్రతీ కుటుంబానికి మంజూరు
- రూ.2వేల కోట్లతో రైతన్నపై రుణభారం తగ్గించాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- మండలంలో రూ.7.21 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్



2వ పేజీలో...

అక్షరమే ఆయుధంగా మలిచి నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రజా సమస్యలపై సమరం చేస్తూ పత్రిక రంగంలో... ప్రభంజనాన్ని సృష్టిస్తున్న తెలుగు జాతీయ దినపత్రిక....

వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వార్త

ANNIVERSARY CELEBRATIONS 30 ANNIVERSARY 1996 - 2026

దమ్మపేట మండల ప్రజలు

దమ్మపేట (మం), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

## తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల పర్యావరణ అనుమతులపై సుప్రీం ఇచ్చిన తీర్పుపై మంత్రి తుమ్మల హర్షం

మొదటి పేజీ తరువాయి..

సంబంధిత అధికారులకు మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యమున్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, అభివృద్ధి పనులకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు తెలంగాణ జలవనరుల చరిత్రలో కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. సాగునీటి విస్తరణతో పాటు విద్యుత్ ఉత్పత్తి, వరద నియంత్రణ, భూగర్భ జలాల పెంపు వంటి అనేక ప్రయోజనాలను ఈ ప్రాజెక్టు అందిస్తుందని చెప్పారు. 36.57 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం సీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా 36.57 టీఎంసీల నీటిని నిల్వ చేసే సామర్థ్యం ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. ఈ నీటి నిల్వ రాష్ట్ర జలవనరుల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్ అవసరాలకు కీలక ఆధారంగా నిలుస్తుందన్నారు. ఈ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లోని 6.74 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భద్రత లభిస్తుందని మంత్రి వివరించారు. ఇందులో 3.28 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. అలాగే నాగార్జున సాగర్‌లో నీటి కొరత ఏర్పడిన సందర్భాల్లో లేదా కరువు పరిస్థితుల్లో 3.45 లక్షల ఎకరాల నాగార్జునసాగర్ ఆయకట్టును స్థిరీకరించేందుకు ఈ నీటిని వినియోగించుకోవచ్చని తెలిపారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా 282.80 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో ఇది కీలక పాత్ర పోషించడంతో పాటు స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి దోహదపడుతుందని ప్రాజెక్టు నిర్మాణంతో గోదావరి నదికి ఇరువైపులా సుమారు 50 కిలోమీటర్ల పరిధిలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడుతుందని మంత్రి తెలిపారు. అలాగే గోదావరి వెంట కరకట్టల నిర్మాణం ద్వారా అశ్వాపురం, మణుగూరు, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని పంటలు, గ్రామాలు వరద ముప్పు నుంచి రక్షణ పొందుతాయని వివరించారు. సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదని, రైతులకు సాగునీటి భరోసా, రాష్ట్రానికి అదనపు విద్యుత్ ఉత్పత్తి, భూగర్భ జలాల పెంపు, వరద నియంత్రణ, ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల రైతాంగంతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సస్పెన్షన్లు సరే...అక్రమ ఆర్ఓఆర్ సంగతేంది ?

మొదటి పేజీ తరువాయి..

ప్రతీదాంట్లో ఎంతోకొంత లోటుపాట్లు సహజమే అయినా..అవినీతి మరీ ఇంత పరాకాష్ట కు చేరడం అందరినీ విస్మయానికి గురి చేస్తున్నది. ఏజెన్సీలో ప్రస్తుత భూభారతి యాప్‌లో "పార్టేషన్లు" లేనందున.,వారసత్వంగా అక్రమ ఆర్ఓఆర్ లు చేసిపారేశారు. ఇంతకుముందు అనేక మార్లు చెప్పినట్లుగా ఛస్తేనే వచ్చేది వారసత్వం కాబట్టి బతికున్న పట్టాదారునే రికార్డుల్లో చంపేయడం ఒక దారుణమైతే.,ఆ కుటుంబానికి చెందని క్లాస్1 లీగల్ హైర్‌ని ఎఫ్ఎంసి ల్లో జొప్పించి ఇంకో నేరానికి పాల్పడ్డారు. ఏలాగైతేనేం గుట్టురట్టయి ఇద్దరు అధికారులను సర్కార్ సస్పెండ్ చేసింది. ఇక్కడే అనేక ప్రశ్నలు పుట్టుకొస్తున్నాయి. అందుకు బాధ్యులపై శాఖాపర చర్యలు తీసుకున్నారు సరే..జరిగిన అవినీతి మాటేమిటనే దానిపై ఆందోళనలు మొదలవుతున్నాయి. సస్పెండ్ చేసేస్తే సరిపోతుందా దొడ్డిదారిన సాగిన "ఆర్ఓఆర్" లు రద్దు చేయరా. ఖచ్చితంగా చేయాల్సిందే కదా. అధికారులపై వేటు పడిందంటే ఇక్కడ అక్రమం జరిగిందని ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా అంగీకరించారు కదా. మరి ఆ పట్టాదారు పాస్ పుస్తకాల రద్దు అనివార్యమే. రోజులు దొర్లుతున్నాయి. ఆర్ఓఆర్ మీద దృష్టిసారిస్తారా లేదా అనేది తేలడంలేదు. అంతా గుంభనంగా ఉన్నారు. ఐతే ఇలాంటి సందర్భాల్లో గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన బెంచ్‌మార్క్ తీర్పులను ఇక్కడ ప్రస్తావించుకుందాం.

**పవిత్ర చట్టాలు భ్రష్టుపట్టిస్తే కఠినంగా వ్యవహరించాలి : సుప్రీం**

ఏజెన్సీలో గిరిజన భూహక్కుల పరిరక్షణ కోసం ఉద్దేశించిన పవిత్ర చట్టాలను (సోలిన్ఎక్స్) భ్రష్టు పట్టించే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని భారత అత్యున్నత న్యాయస్థానం 1994 (ఎస్‌సిపి1) లో తీర్పు చెప్పింది. ఎస్‌పి చంగల్‌వర్యరాయ నాయుడు వర్సెస్ జగన్నాథ్ కేసులో సుదీర్ఘ చర్చ జరిగింది. గిరిజన హక్కులను హరించి సాగే చర్యలను ఎవరైనా ఎప్పుడైనా న్యాయస్థానాల్లో సవాల్ చేయవచ్చని న్యాయస్థానం నిర్దేశించడం గమనార్హం. ఎవి పాపయ్యశాస్త్రి వర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఎపి కేసులో (2007(4)ఎస్‌సి 221) కూడా ఏజెన్సీలోని అక్రమ ఆర్ఓఆర్ లపై న్యాయస్థానం తీవ్రంగా స్పందిస్తూ ఏదేని అక్రమ విధానంలో ఆర్ఓఆర్‌లు పొందినట్లయితే.,చట్టం దృష్టిలో ఆ పట్టాదారు పాస్‌పుస్తకాలకు ఏవిధమైన విలువ లేదని.,అవి రద్దు కావలసిందేనని తేల్చి చెప్పింది. అలానే నిర్మలాబెన్ వర్సెస్ స్టేటాఫ్ గుజరాత్ కేసులో కూడా సుప్రీం ఇదే విషయాన్ని నొక్కివక్కాణించింది. దొడ్డిదారిన అక్రమంగా పొందిన ఆర్ఓఆర్‌లకు "జీరో వాల్యూ" ఉంటుందన్నారు. ఉప్పు శివనాగయ్య వర్సెస్ స్టేటాఫ్ తెలంగాణా కేసుమీద 2023 సంవత్సరంలో తెలంగాణా హైకోర్టు ఇదే అభిప్రాయపడింది. ఇలాంటివి చెప్పుకోవాలంటే కోకొల్లలున్నాయి. ఏజెన్సీలో 1/70 సవరణకు విరుద్ధంగా జరిగే ఎలాంటి భూబదలాయింపూ చెల్లదు. ప్రస్తుతం దమ్మపేట విషయంలో మరి ప్రభుత్వం ఏం చేస్తుందో.,కేవలం సస్పెన్షన్లతో సరిపెడుతుందో వేచి చూడాల్సిందే.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్

ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటనూ తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ముందుకు సాగుతోందన్నారు .బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి ఖమ్మం రూరల్ మండల పరిధిలో రూ.7.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. డాక్యా తండాలో రూ.1.41 కోట్లతో మంగళగూడెం-డాక్యా తండా రోడ్డు, పల్లెగూడెంలో రూ.5.80 కోట్లతో గొల్లగూడెం నుంచి ఎన్.ఎస్.పీ. మీదుగా పల్లెగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి అన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున కేవలం 9 రోజుల్లోనే రూ.9,200 కోట్లను నేరుగా రైతుల



ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. రూ.2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ ద్వారా 25 లక్షల మంది రైతులకు రూ.21,000 కోట్ల మేర ఆర్థిక భారం తగ్గించామని వివరించారు. సన్న వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు.

నాలుగు విడతల్లో : నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. తొలి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలతో కలిపి ఇప్పటివరకు మొత్తం 7 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. రెండో విడతలో మిగిలిన గ్రామాలకు త్వరలోనే ఇళ్లు మంజూరు చేస్తామని, రాబోయే మూడో, నాలుగో విడతల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళా సాధికారతే ధ్యేయం : రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన కుటుం బాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని అన్నారు.

గ్రామీణ రహదారులు, విద్యాసంస్థలు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి ఆగిపోకుండా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోట వీరభద్రం ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు బానోత్ కిషోర్ ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఈఈ మహేష్‌బాబు, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు లైన్ క్లియర్

మొదటి పేజీ తరువాయి..

భాగాన నిర్మించి తలపెట్టిన సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు ఎట్టకేలకు పర్యావరణ అనుమతులు లభించాయి. అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి వద్ద గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతమ్మసాగర్ బ్యారేజ్ కి సంబంధించిన ప్రాథమిక పనులు పెద్ద ప్రభుత్వంలో మొదలుపెట్టారు. ఈ సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్న క్రమంలో పర్యావరణ అనుమతులు లేకపోవడం తో జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటి) ఆదేశాలతో, భూ సేకరణ మరియు నిర్వాసితుల పరిహార వివాదాల కారణంగా దీని పనులు తాత్కాలికంగా ఆగిపోయాయి. సుమారు 3,481 కోట్ల అంచనా వ్యయంతో 36.57 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో, 320 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో బహుళార్థ సాధక ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టు పనులు ఆకస్మికంగా ఆగిపోయినాయి. ఎట్టకేలకు బుధవారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మళ్లీ సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు మొదలుకానున్నాయి

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 29 ప్రభాతవార్త

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నమోదు చేసిన వివరాలను ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా పునః ధృవీకరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు ముందే డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, ఓటరు జాబితా సవరణకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలో ఇప్పటివరకు 95 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

## కింది స్థాయి సిబ్బందితోనే మండల స్థాయి సమావేశము ముగింపు

### ప్రధాన అధికారులు గైర్హాజరు

### కిందిస్థాయి సిబ్బందితోనే సరిపెట్టారు

ఆళ్లపల్లి 29జులై ప్రభాతవార్త:

మండల స్థాయి అధికారుల సర్పంచుల సమన్వయ సమావేశానికి నిబంధనల ప్రకారం వివిధ శాఖల హాజరు కావాల్సిన ప్రధాన శాఖ అధికారులు హాజరు కాకపోవడంతో ఆ శాఖలకు సంబంధించినటువంటి కిందిస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించడం వలన గ్రామ పంచాయతీలలో శాఖలకు సంబంధించినటువంటి సమస్యలను నిర్ణయాలను తీసుకునే అధికారం కిందిస్థాయి సిబ్బందికి ఉండదని కానీ మండల స్థాయి సమావేశం లో కింది స్థాయి సిబ్బంది ఎక్కువ పాల్గొనటంపై అధికారిక సమావేశానికి గౌరవం లేకుండా పోయింది అనడంలో సందేహం లేదని ఈ సమావేశాన్ని చూస్తే అర్థమవుతుంది. పాల్గొనవలసిన అధికారులే హాజరు కాకపోవటంతో సర్పంచులు చెప్పుకున్న సమస్యలు నిర్ణయం తీసుకునే అధికారం కిందిస్థాయి సిబ్బందికి లేదని ఏది ఏమైనాప్పటికీ బుధవారం స్పెషల్ అధికారి లాల్ చంద్ ఎంపీడీఓ శ్రీను ఆధ్వర్యంలో మొదట మండల స్థాయి సమావేశం వివిధ శాఖల అధికారులతో సాదాసీదాగా ముగిసిందని ఆ శాఖలకు సంబంధించినటువంటి గ్రామపంచాయతీలలో సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారని ఆ సమస్యలను త్వరగా పూర్తిచేయాలని తెలియజేశారు. గ్రామపంచాయతీలలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో అధికారులు ఆళ్లపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లకు ఏడు ఇండ్లు వరకే అర్హులు అని పంపించడం పై అధికారులపై స్థానిక సర్పంచ్ ఆగ్రహం చేశారు. అధికారుల లోపమేనని సర్పంచ్ లేకుండా లిస్ట్ ఎలా పంపిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనాప్పటికీ రెండోసారి మండల స్థాయి సమావేశానికి హాజరు కావాల్సిన శాఖల ప్రధాన అధికారులు కచ్చితంగా హాజరు అయ్యేలా అధికారులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్ పై బిజెపి నాయకులతో సమీక్ష

*తల్లాడ జూలై 29 ప్రభాతవార్త*

సర్ మండల ప్ర వాస్ కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా నాయకులు నున్న రవికుమార్ బుధవారం కొడవటి మెట్ట నారాయణపురం గ్రామాల్లో



పర్యటించారు సర్ కార్యక్రమాన్ని మండలంలో సమర్థవంతంగా నిర్వహించినందుకు మండల్ నాయకులు సన్మానించారు ఈ సందర్భంగా నారాయణపురం లోని ముత్యాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్లానాగులు వార్డు సభ్యురాలు పెరిక స్వర్ణలత మాజీ ఎంపీటీసీ చల్లా తిరుమలాదేవి కొత్త సత్యనారాయణరెడ్డి రాయల రమేష్ పెరిక కిరణ్ యుద్ధనపూడి శ్రీనివాసరావు వేమా అశోక్ నన్నపనేని శారద బాబురావు హరి పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్పించాలి

**ఏ ఒక్క అర్హుడి ఓటు గల్లంతు కాకుండా చూడటమే లక్ష్యంగా పనిచేయాలి**

**కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు బి ఎల్ ఏ లకు పిలుపు**

*కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చాలని,ఏ ఒక్క అర్హుడి ఓటు గల్లంతు కాకుండా చూడటమే లక్ష్యంగా పని చే యాలని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు బి ఎల్ ఏ లకు, పార్టీ శ్రేణులకు, ప్రజా ప్రతి నిధులకు విజ్ఞప్తి చేశారు.బుధవారం ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై బి ఎల్ ఏ లతో ఆయన సమీక్షించి వారికి పలు



సూచనలు చేశారు.ఇంటి ఇంటికి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించి ఓటర్ ఫారాలను నింపాలని కోరారు.ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్పించాలని సూచించారు.18 ఏళ్ల నిండిన యువత ను గుర్తించి ఫారం6 ద్వారా నమోదు చేయించాలని,డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు ఫారం7 ద్వారా తొలగించాలని కోరారు.ఏ ఒక్క అర్హుడి ఓటు గల్లంతు కాకుండా చూడటమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చా రు.ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యం వ హించ వద్దన్నారు.మండల పరిధిలోని గ్రామాల్లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం శరవేగంగా జరుగుతుందని, డిజిటలైజేషన్ ప్రక్రియ కూడా పూర్తికావస్తుందని రాంబాబు ఈ సందర్భంగా వెల్లడించారు.

# జ్ఞాన మార్గాన్ని చూపి జీవితానికి దిశా నిర్దేశం చేసేది గురువులే

**కామేపల్లి అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ**

*కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

జ్ఞాన మార్గాన్ని చూపి జీవితానికి దిశా నిర్దేశం చేసేది గురువులేనని అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ అన్నారు.కామేపల్లి గురు మందిరంలో బుధవారం గురు పౌర్ణమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదా యబద్ధంగా నిర్వహించారు.ప్రత్యేక పూజలు, అభిషేకాలు కూడా నిర్వహించారు. గురువుల ఆశీర్వాదమే విద్యార్థుల విజయమన్నారు.పవిత్ర గురు పౌర్ణమిని పుర స్కరించుకొని అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ దంపతులనుభక్తులు శాలువా కప్పి ఘనంగా సత్కరిం చారు.వారి ఆధ్యాత్మిక సేవలను, త్యాగని రతిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కేశగాని నాగయ్య, కోటగిరి రాము, పెరుగు సైదులు, గుగ్గిళ్ళ రవి, గంట సాంబ, మేకల నాగేశ్వరరావు మహిళలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# బస్టాండ్ ను తనిఖీ చేసిన డిపో మేనేజర్..

*తల్లాడ జూలై 29: ప్రభాతవార్త*

తల్లాడ ఆర్టీసీ బస్టాండ్ బుధవారం మధుర డిపో మేనేజర్ టీ దేవరాజు



తనిఖీ చేశారు ఈ సందర్భంగా కాంప్లెక్స్ లో నీ దుకాణాల అద్దె వసూళ్ళ పెండింగ్లో ఉన్న వాటిపై కంట్రోలర్ ను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు కంట్రోలర్ కే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా గురు పౌర్ణమి వేడుకలు..

*తల్లాడ జూలై 29 :ప్రభాతవార్త*

గురు పౌర్ణమి సందర్భంగా తల్లాడ మండలం లోని వీర గ్రామాల్లో



సాయిబాబా ఆలయాలు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు ముదునూరులో ఉచిత వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ నియోజకవర్గం ఇంచార్జ్ రాయల రాము ప్రారంభించారు అలాగే అన్నారు కార్యక్రమాన్ని మారేడు లక్ష్మణరావు ఆపద రామారావు ప్రారంభించారు భక్తులు పెద్ద సంఖ్య లో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

*తల్లాడ జూలై 29 :ప్రభాతవార్త*

అసంఘటితరంగ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు మంకెన కృష్ణ డిమాండ్ చేశారు బుధవారం తల్లాడ లో హమాలి కార్మికుల కు మద్దతుగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఏఐటి యూసి నిరంతరం పోరాటాలకు సిద్ధమవుతుందని కనీస వేతనం 26,000 దక్కేవరకు పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు ఆటో కార్మికులపై ఆర్టీవో అధికారులు పోలీసులు చలానా పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు భవన నిర్మాణ కార్మికులకు పూర్తిగా సంఘం అండగా ఉంటుందని గుర్తు చేశారు అలాగే గ్రామ దీపికల సంక్షేమానికి మద్దతు తెలుపుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాజేష్ బీరెల్లి రవి, రేగళ్ల వెంకటేశ్వర్లు జక్కుల వెంకన్న గుడిపల్లి గోపికృష్ణ పాల్గొన్నారు






# పిచ్చోడు చేతిలో రాయి

*దమ్మపేట రూరల్ జూలై 29 ప్రభాతవార్త :*

దమ్మపేట మండల కేంద్రంలో పిచ్చివాడి చేతిలో రాయితో ఐదు కార్లు



ధ్వంసం చేశాడు. మతిస్థిమితం లేని ఆ వ్యక్తి ఇంటి వద్ద పార్కు చేసి ఉన్న 5 కార్లకు ముందు, వెనక భాగాలలో ఉన్న కారు అద్దాలను పగలకొట్టడంతో కారు యజమానులు పోలీసులను ఆశ్రయించారు. మతి స్థిమితం లేని ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని ఆ వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. మతిస్థిమితం లేని ఆ వ్యక్తి మందలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

# పొంచి ఉన్న ప్రమాదం

*దమ్మపేట రూరల్ జూలై 29 ప్రభాతవార్త :*

దమ్మపేట నుంచి మల్కారం వెళ్లే రహదారి మార్గం నల్లకుంట,



గంగులగూడెం మధ్యలో రోడ్డుకి ఇరువైపులా చెట్లు, పొదలు పెరిగి ఎదురు ఎదురుగా వచ్చే వాహనదారులకు దారి కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. సంబంధిత అధికారులు రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను, చెట్లు, పొదలను రోడ్డుకి ఇరువైపులా అడ్డుగా ఉన్న వాటిని తొలగించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నల్లకుంట, గంగుల గూడెం, మల్కారం గ్రామస్తులు కోరుతున్నారు.

# తల్లాడ లో పులుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ..

*తల్లాడ జూలై 29: ప్రభాతవార్త*

అంతర్జాతీయ పులుల దినోత్సవం పురస్కరించుకొని తల్లాడ అటవీ శాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు స్థానిక అటవీ శాఖ రేంజ్ కార్యాలయం నుండి సిబ్బంది రింగ్ రోడ్డు ఆర్టిసి బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ మీదగా జిల్లా పరిషత్ పాఠశాలకు చేరుకుంది ఈ సందర్భంగా రేంజర్ ఉమా జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు అడవుల పెంపు ఎంతో కీలకమని ప్రతి ఒక్కరు వన్యప్రాణులు సంరక్షణ కోసం కృషి చేయాలని మన బ్రాండ్లు భావితరాలకు సంపదని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉంగరాల వెంకటేశ్వర్లు డిప్యూటీ ఫారెస్ట్ అధికారి ఆర్ కవిత సెక్షన్ ఆఫీసర్ పి కిషోర్ కుమార్ స్వాతి లావణ్య సమత అరుణ శ్రీకాంత్ ఆజాం అలీ బీమా హరికృష్ణ వీరభద్ర ఎస్కే పాషా నాగరాజు పాల్గొన్నారు






# ఏజెన్సీలో దళితులకు సమాన హక్కులు కల్పించాలి

**ఆగస్టు 3 కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేద్దాం**

**డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి**

కొత్తగూడెం టౌన్, జూలై 29 ప్రభాతవార్త:

రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు దేశంలోని ప్రతి పౌరుడికి అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న దళితులకు గిరిజనులతో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. డి హెచ్ పి ఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల



సమావేశం స్థానిక శేషగిరి భవన్ సిపిఐ కార్యాలయంలో సుంకిపాక ధర్మ అధ్యక్షతన మంగళవారం జరిగింది ఈ సందర్భంగా సలిగంటి మాట్లాడుతూ దళితుల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో దశాబ్దాల కాలంగా గిరిజనులతో పాటు నివసిస్తున్న దళితులు ఇప్పటికీ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, భూమి, ఉపాధితో పాటు అనేక అంశాల్లో వెనుకబాటుతనం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన అభివృద్ధి ఫలాలను పొందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగంలో కూడా దళితులకు రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయడం కాలానుగుణ అవసరమని ఇందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్రకుమారి, జిల్లా అధ్యక్షులు దొంత మాల చెన్నయ్య, నాయకులు మామిడాల ధనలక్ష్మి ్మ, ఉరుసు రామకృష్ణ, పాలమూరు శ్రీనివాస్, ఎర్రవెల్లి శంకర్, మండల రాజు ఇమ్మానియేల్, దార్ల లక్ష్మి ్మ, చెరుకు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం**

**అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, జూలై 29 ప్రభాతవార్త:




జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలు, ప్రమాదాలు అధికంగా నమోదవుతున్న బ్లాక్ స్పాట్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా రహదారులపై పశువుల సంచారం అధికంగా ఉండటం వల్ల, ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు . రహదారులపై పశువులను నిర్లక్ష ్యంగా వదిలే యజమానులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి నవీకరించాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరరావు, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి అనూష సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**వైద్యాధికారుల జూమ్ సమీక్ష సమావేశంలో డిఎమ్హెచ్ఓ**

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 29 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఆరోగ్య కార్యక్రమాల అమలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల పర్యవేక్షణపై జిల్లా వైద్య !! ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ వైద్యాధికారులతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, టీచింగ్ ఆసుపత్రులు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, ప్రైవేట్ హాస్పిటళ్లు మరియు ప్రైవేట్ క్లినిక్‌లు తప్పనిసరిగా మూడు అంశాలను అమలు చేయాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో కుక్క కాటు మందులు అందుబాటులో ఉంచాలి. ప్రతి ఆసుపత్రిలో కుక్క కాటు కేసుల పర్యవేక్షణ కోసం ఒక నోడల్ అధికారిని నియమించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి జ్వరం, విరేచనాలు, వాంతులు, దగ్గు, జలుబు తదితర లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి వెంటనే సంబంధిత వైద్యాధికారికి సమాచారం అందించాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు తమ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, ఎన్సీడీ స్క్రీనింగ్, శ్రమదానం, ప్రధానమంత్రి సురక్షి త మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ), ఆరోగ్య మహిళ, సికిల్ సెల్ స్క్రీనింగ్, టీబీ అనుమానితుల గుర్తింపు, రోగులకు మందుల పంపిణీ, వైద్య శిబిరాల నిర్వహణ తదితర కార్యక్రమాలను పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష ్యం లేదా అలసత్వం ప్రదర్శించిన సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.



## ప్రజలు, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

**రానున్న 36 గంటల్లో భారీ వర్షాల అవకాశం**

**జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం, జూలై 29 ప్రభాతవార్త:

రానున్న 36 గంటల్లో వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సి న చర్యలపై దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాల హెచ్చరికల దృష్ట్యా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమ కార్యస్థానాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో ఆసుపత్రుల్లో వైద్య సేవలకు ఆటంకం కలగకుండా అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రసవ సమయం సమీపించిన గర్భిణీలను ముందుగానే సమీప ఆసుపత్రులు లేదా గర్భిణీ వసతి కేంద్రాలకు తరలించి అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

## అంతర్జాతీయ కరాటే, కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌కు సింగరేణి విద్యార్థిని ఎంపిక

కొత్తగూడెం టౌన్, జూలై 29 ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ ఉమెన్స్ జూనియర్ కళాశాల, కొత్తగూడెం విద్యార్థిని కుమారి భూక్య శ్రీవిద్య హైదరాబాదులో ఆగస్టు 1, 2 తేదీల్లో నిర్వహించనున్న రెండవ అంతర్జాతీయ కరాటే !! కిక్‌బాక్సి ంగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు ఎంపికైంది. జూనియర్ సి.ఈ.సి. (ఇంగ్లీష్ మీడియం) చదువుతున్న శ్రీవిద్య కరాటే, కిక్‌బాక్సి ంగ్ విభాగాల్లో ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి 4 బంగారు పతకాలు, 3 వెండి పతకాలు సాధించింది. ప్రస్తుతం ఆమె బ్లాక్ బెల్ట్ హోల్డర్‌గా కొనసాగుతోంది. ఈ సందర్భంగా విద్యార్థిని సాధించిన విజయాలను అభినందించిన సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ మేనేజర్ ఎస్. వెంకట చారి, జాయింట్ సెక్రటరీ !! కరస్పాండెంట్ పి. కాంతారావు, కళాశాల ప్రిన్సి పాల్ ఎస్. సంధ్యారాణి, పీఈటీ జి. అరుణశ్రీ రానున్న అంతర్జాతీయ పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి దేశానికి, రాష్ట్రానికి, సింగరేణి సంస్థకు, కళాశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన స్పోర్ట్స్ ట్రాక్, షూస్‌ను జనరల్ మేనేజర్ ఎస్. వెంకట చారి విద్యార్థినికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆప్మెల్‌లో సింగరేణి సోలార్ వెలుగు

**300 కిలోవాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ప్రారంభం...**

**వర్చువల్‌గా ప్రారంభించిన సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి**

**సోలార్ తో ఏటా రూ.24 లక్షల విద్యుత్ ఖర్చు ఆదా**

కొత్తగూడెం, జూలై 29 ప్రభాతవార్త:




విజయవాడలో ఉన్న సింగరేణి అనుబంధ సంస్థ అయిన ఆప్మెల్ (ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్) స్వర్ణోత్స వాల సందర్భంగా ప్లాంట్ లో ఏర్పాటు చేసిన 300 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ను సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్లాంటులో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లు, ఆర్ సి రోడ్లను కూడా ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి ల మార్గనిర్దేశంలో సింగరేణితోపాటు అనుబంధ సంస్థ అయిన ఆప్మెల్ ను బహుముఖంగా విస్తరించే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. 50 ఏళ్ల ఆప్మెల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.63.13 కోట్ల టర్నోవర్, రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల నికర లాభాలను ఆర్జించడంపై ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. గత ఏడాది డిప్యూటీ సీఎం ఆప్మెల్‌ను సందర్శించిన సమయంలో ఇచ్చిన దిశానిర్దేశం, స్ఫూర్తితో సాధించిన విజయంగా అభివర్ణించారు. అలాగే ప్లాంట్‌ను సందర్శించిన సమయంలో ప్లాంట్ లో సౌకర్యాల మెరుగుదలకు హామీ ఇచ్చారని ,ఆయన ఆదేశాల పైన ప్లాంట్ ఆవరణలో సిసి, ఆర్సిసి రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. సెప్టెంబరు 1, 1976 లో ప్రారంభమైన ఆప్మెల్ సంస్థ ఈ ఏడాది స్వర్ణోత్స వ సంవత్స రంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో ప్రస్తుతం ప్లాంటులో తయారు చేస్తున్న యంత్ర పరికరాలు, విడిభాగాలతో పాటు రానున్న రోజుల్లో వివిధ పరిశ్రమల ఆధునిక అవసరాలను పరిగణనలోనికి తీసుకొని వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టాలన్నారు. ఆప్మెల్ అభివృద్ధికి, ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకోవడానికి, తద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి సింగరేణి సంస్థ ఎప్పుడు సహకరిస్తూనే ఉంటుందన్నారు. ఆప్మెల్ ప్లాంటు విద్యుత్, కాలనీ అవసరాలు కలిపి ప్రతీ ఏడాది 60 లక్షల రూపాయలు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం రూ.1.24 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సోలార్ ప్లాంట్ తో ఏడాదికి 24 లక్షల రూపాయలు ఆదా అవుతుంది. ఐదేళ్లలో పెట్టుబడి మొత్తాన్ని రాబట్టుకోవచ్చు. అలాగే పర్యావరణ హిత చర్యలకు ప్రోత్సా హం అందించినట్లు అవుతుంది. ఆప్మెల్ ఛైర్మన్ ఎన్‌వికె శ్రీనివాస్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో సంస్థ అభివృద్ధికి చేపట్టబోయే ప్రణాళికలను వివరించారు. సింగరేణి, కోల్ ఇండియా, ఎన్ఎండీసీ సంస్థల నుంచి లభించిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎం.తిరుమలరావు, ఈడీ(కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్, విజయవాడ ఆప్మెల్ నుంచి ఎండి ఎర్రన్న ఇంకా ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సివిల్ టెండర్లపై తీవ్ర ఆరోపణలు

**ఉపాధి పేరుతో వసూళ్లు.. టెండర్ల కేటాయింపులో గోల్మాల్?**

**టెండర్ రాకముందే మెడికల్ పరీక్షలు.. నిరుద్యోగుల్లో అనుమానాలు**

**అక్రమాలు నిరూపితమైతే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు: సివిల్ ఏజీఎం రామకృష్ణ**

కొత్తగూడెం, జూలై 29 ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో సివిల్ టెండర్ల కేటాయింపు, కాంట్రాక్టు పనుల అమలులో అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నాయంటూ తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారులు, కాంట్రాక్టర్ల కుమ్మక్కుతో టెండర్ల ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నిరుద్యోగ యువతను నమ్మబలికి వారి వద్ద నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.



టెండర్ ఖరారు కాకముందే కొంతమంది కాంట్రాక్టర్లు 20 మంది వరకు కార్మికుల జాబితాను సిద్ధం చేసి వారికి ముందుగానే మెడికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారని, అనంతరం టెండర్ వచ్చిన వెంటనే వారినే విధుల్లోకి తీసుకుంటున్నట్లు సమాచారం. అంతేకాకుండా అవసరానికి మించి కార్మికులను నియమించి, వారానికి మూడు నుంచి నాలుగు మస్టర్లు మాత్రమే వేస్తున్నారని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఎక్కువ మంది తీసుకున్నందున అందరికీ పూర్తి మస్టర్లు ఇవ్వడం సాధ్యం కాదని" కాంట్రాక్టర్లు సమాధానం చెబుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీంతో పూర్తి స్థాయి ఉపాధి లభించక ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోతున్నారు.

**ప్రత్యేక కథనంపై ఏజీఎం స్పందన**

సింగరేణి సివిల్ టెండర్లలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై ఇటీవల ఒక దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి సంబంధించి సివిల్ ఏజీఎం రామకృష్ణను వివరణ కోరగా, ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆధారాలతో తమ దృష్టికి వస్తే సంబంధిత కాంట్రాక్టర్‌ను వెంటనే బ్లాక్‌లిస్టులో పెడతామని స్పష్టం చేశారు. అలాగే, ఎస్టీలకు మాత్రమే కేటాయించిన సొసైటీ పనుల్లో ఇతర వర్గాలకు చెందిన వ్యక్తులు భాగస్వాములు య్యారనే ఆరోపణలపై స్పందిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్...**

సివిల్ టెండర్ల కేటాయింపు, కార్మికుల నియామకం, మస్టర్ల నిర్వహణ, ఉద్యోగాల పేరుతో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వసూళ్లపై సింగరేణి యాజమాన్యం సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ యువత, కార్మిక సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. నిజానిజాలు వెలుగులోకి వస్తే మాత్రమే సంస్థ ప్రతిష్ఠకు భంగం కలగకుండా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

## ఆశ్రమ పాఠశాలల భాషా పండిట్లు, పీఈటీలను వెంటనే అప్‌గ్రేడ్ చేయాలి

**ఏఐవైఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి గరకె శ్రీనివాస్**

ములకలపల్లి జూలై 29 ప్రభాతవార్త :



ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితులు పీఈటీ లను ప్రభుత్వం వెంటనే అప్‌గ్రేడ్ చేసి న్యాయం చేయాలని ఏఐవైఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ డా. గరకె శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జిల్లా పరిషత్ హైస్కూళ్లలో విధులు నిర్వహిస్తున్న సుమారు 11 వేల మంది భాషా పండితులు, పీఈటీలను ప్రభుత్వం రెండేళ్ల క్రితమే అప్‌గ్రేడ్ చేసిందని గుర్తు చేశారు. అయితే ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కేవలం 437 మంది భాషా పండితులు, పీఈటీలను ఇప్పటివరకు అప్‌గ్రేడ్ చేయకపోవడం విచారకరమని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల సంక్షేమం కోసం రాత్రింబవళ్లు సేవలందిస్తున్నప్పటికీ, వారికి తగిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఈ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదన్నారు.జెడ్పీ పాఠశాలల ఉపాధ్యాయులకు కల్పించిన అప్‌గ్రేడేషన్ ప్రయోజనాలను ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న 437 మంది భాషా పండితులు, పీఈటీలకు కూడా వెంటనే వర్తింపజేసి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## సాయి మందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 29:



మండల పరిధి వెంగన్నపాలెం దత్తనగర్ లోని శ్రీ షిరిడి సాయి మందిరంలో గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజుల నుంచి పూజారులు సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున మందిరానికి చేరుకుని సాయిబాబాకు అత్యంత భక్తి శ్రద్ధలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుపూజలు నిర్వహించి, సాయిబాబా ఆశీస్సులు కోరుకున్నారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. సాయిబాబా భజనలు, హారతులతో మందిరం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. వేడుకల్లో మహిళలు, యువకులు, వృద్ధులు భారీగా పాల్గొని భక్తి పరవశంలో మునిగిపోయారు. నిర్వాహకులు భక్తులకు తాగునీరు, అన్నదానం వంటి సౌకర్యాలు కల్పించారు. గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఉపదేశాలను అనుసరించాలని పూజారులు సూచించారు. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల నుంచి సాయి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో సాయిబాబా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో ప్రభుత్వ వైఫల్యం: ఉప్పల వెంకట రమణ

ములకలపల్లి, జూలై 29 ప్రభాతవార్త:

ఫీజు రీయింబర్స్ మెంట్ నిధుల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ విమర్శించారు. బుధవారం ములకలపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2025-26 విద్యా సంవత్సరానికి కేంద్రం విడుదల చేసిన ..276 కోట్ల నిధులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ..69 కోట్లు విడుదల చేయకపోవడంతో కేంద్ర నిధులు వెనక్కి వెళ్లిపోయాయని ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల చదువులకు ప్రభుత్వం



ప్రాధాన్యం ఇవ్వడం లేదని, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. అలాగే సీతారామ ప్రాజెక్టు పనుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పురోగతి సాధించలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎక్కువ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దొడ్డ రమేష్ మాజీ మండల అధ్యక్షుడు మొరం పూడి అప్పారావు మాజీ ఎంపీపీ మట్ల నాగమణి కొమరయ్య శనగ పాటి సీతారా ములు కొండవీటి చంద్రశేఖర్ పుష్పాల చందర్రావు బి ధర్మ తాటి రవి గంగవరపు సుధాకర్ దేవ భక్తుని చిట్టిబాబు ఊరబెద్ది ఎంకన్న సిద్దుల వెంకటేష్ పాల్గొన్నారు.




## ప్రజావాణిలో 23 వినతులు తక్షణ పరిష్కారానికి చర్యలు

**అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలి నగర మేయర్ మూడ్**

కొత్తగూడెం కార్పొరేషన్, జూలై 29 ప్రభాతవార్త:




కొత్తగూడెం నగరపాలక సంస్థలో బుధవారం మేయర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 23 వినతులు అందాయి. ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేలా తక్షణ చర్యలు చేపడతామని మేయర్ హామీ ఇచ్చారు. గత ప్రజావాణిలో అందిన 26 దరఖాస్తుల్లో 22 సమస్యలను పరిష్కరించగా, మిగిలిన వాటిని పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని వెంటనే పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో సైట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సుజాత, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఆర్. విజయానంద్, సెక్షన్ అధికారులు, టీఎంసీ, హౌసింగ్ ఏఈ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వర్షంలోనూ వీడని నిరసన

**కేటీపీఎస్‌లో 31వ రోజు ఆందోళన**

**వైటీపీఎస్ లో ప్రైవేటీకరణను విరమించాలంటూ డిమాండ్**

పాల్వంచ టౌన్, జూలై 29 ప్రభాతవార్త:

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్)లోని ఏహెచ్‌పీ, సీఎచ్‌పీ విభాగాల ప్రైవేటీకరణ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కేటీపీఎస్‌లో చేపట్టిన ఆందోళనలు బుధవారం 31వ రోజుకు చేరుకున్నాయి. కుండపోత వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యోగులు గొడుగులతో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కేటీపీఎస్ అంబేడ్కర్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున సమావేశమైన ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు, ఆర్టిసన్లు ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ వల్ల ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడటంతో పాటు ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల సామర్థ్యం, భద్రత, ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైటీపీఎస్‌లోని ఏహెచ్‌పీ, సీఎచ్‌పీ విభాగాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఈజేఏసీ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్.కె. యస్మీన్, జేఏసీ నాయకులు ఉమామహేశ్వరరావు, బ్రహ్మాజీ, మడకం శ్రీనివాసరావు, రాజేష్, తిరుపతి, అఖిల్, మహేష్, రఘువీర్, దోలి శ్రీనివాసరావు, రాధాకృష్ణ, కేశబోయిన కోటేశ్వరరావు, వెంపటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, సయ్యద్, చంద్ర కళాధర్, ప్రకాష్, పావని, లక్ష్మి, రిజ్వానా, జ్యోతి, వాహిని తదితరులు పాల్గొన్నారు. శాంతియుత వాతావరణంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# తొలి తరం ఉద్యమకారులను గుర్తించాలి

### కమిటీ సభ్యులను కలిసి వినతి పత్రం

### అందజేసిన మధిర వాసులు



**మధిర జూలై 29 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఆదుకుంటాం అన్న హామీని నిలబెట్టుకోవాలని 1969 తొలి తరం ఉద్యమకారులు కమిటీని కోరారు. మధిర ప్రాంతానికి చెందిన తొలి తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి దశలో తమ వంతు పాత్ర నిర్వహించి మలిదశ ఉద్యమంలో స్ఫూర్తిగా నిలిచి ఉద్యమ పోరాటంలో పాల్గొన్న పలువురు హైదరాబాదులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల గుర్తింపు సంఘం సభ్యులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ క్రమంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్సీ కోదండరాం మాజీ ఎమ్మెల్సీ సపావట్ రాములు నాయక్ లను కలిసి వినతిపత్రం అందజేశారు. అవి భాజ్య వరంగల్ జిల్లాలో మధిర తాలూకాలో తెలంగాణ ఉద్యమం కోసం జరిగిన పోరాటాన్ని నాటి నాయకుల ధీరత్వాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మధిర పోరాట చరిత్రను పరిగణలోకి తీసుకున్న కమిటీ సభ్యులు సానుకూలంగా స్పందించినట్లు మధిర తొలి తరం ఉద్యమకారులు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం తెలంగాణ తొలి తరం మలిదశ ఉద్యమకారులకు అండగా ఉంటామని మేనిఫెస్టోలో వెల్ల డించడం మేరకు కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తిం చేందుకు కృషి చేయడం తమకు లభించిన గౌరవంగా ఉద్యమకారులు భావిస్తున్నారని వారు పేర్కొన్నారు. కమిటీ సభ్యులను కలిసిన వారిలో రమావత్ బాబురావు, ఎం.డి ఖాసిం, టీ.వీ రెడ్డి,బాహటం సుబ్బరాజు, చెన్నం స్వామి,, వెల్లంకి రాజేశ్వర ప్రసాద్,అవధానుల భాస్కర్,యలగందల రాధాకృష్ణ మూర్తి, చుంచు వెంకటేశ్వరరావు, చెరుకుమల్లి నరసింహారావు పాల్గొన్నారు.




## బీసీ కాలనీ ఎస్సీ కాలనీ ఐకెపి భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్. కరుణ

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఐకెపి (రీశీ) కార్యాలయ భవనానికి బుధవారం గ్రామ సర్పంచ్ మందా కరుణ, బీసీ కాలనీ ఎస్సీ కాలనీలో భవనాని కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందా కరుణ, మాట్లాడుతూ, గోవిందాపురం ఎల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామానికి న ఐకెపి కార్యాలయ భవనం మంజూరు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు దీనిని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, కారంగుల చంద్రయ్య, చేశారు పంచాయతీ రాజ్ ఏఈ అశోక్ ,పంచాయతీ కార్యదర్శి కే మురళి, వార్డ్ సభ్యులు, ముత్తారపు రవి,జెట్టం వీరబాబు, కళ్యాణపు నాగేశ్వరరావు, షేక్ సైదా ,మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, మాజీ సర్పంచ్ బాబు ,మహిళా సంఘాల ప్రతినిధులు, శాంతి ,కరుణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి ఉద్యోగులకు వేతన సవరణ చేయాలి

### ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన ఉద్యోగులు



**మధిర జూలై 29 ప్రభాతవార్త** వివిజి రామ్‌జి ఉద్యోగులకు ప్రతి నెల 1న వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వం పే స్కేల్ అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం ఉద్యోగులు ఎంపీడీవో బి వెంకటేశ్వర్లు కు బుధవారం వినతి పత్రం అందజేశారు మధిర మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు గత 3 నెలలుగా వేతనాలు ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం పెండింగ్ వేతనాలు చెల్లించి ప్రతి నెల 1 వ తేదిన వేతనాలు చెల్లించాలని, ఉద్యోగులకు తక్షణమే పే స్కేల్ అమలు చేసి, పదోన్నతులు కల్పించాలని ఈ సందర్భంగా ఉద్యోగులు కోరారు. రాష్ట్ర జిల్లా జేఏసీ ల ఆదేశాల మేరకు ప్రభుత్వం తక్షణమే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల రేపటి నుంచి దశల వారిగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ అవసరమైతే సమ్మె కు వెళ్ళనున్నట్లు ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నేతలు ఆవుల సంతోష్ కుమార్, సూదిని జానకిరామిరెడ్డి, బొల్లెద్దు విజయకుమార్, రేలచర్ల అనిల్ కుమార్, ఉద్యోగులు వేల్పుల ముత్తయ్య, గుజ్జర్లపూడి చిన శాంతయ్య, సుగ్గల గిరీష్ బాబు, ఆదరం సుజాత లు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**మధిర జూలై 29 ప్రభాతవార్త**





వ్యాస పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండలం లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయా లలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మధిర పట్టణంలోని శ్రీ దివ్య షిర్డీ సాయిబాబా మందిరంలో గడిచిన 29 సంవత్స రాలుగా ఆలయ ట్రస్ట్ బాధ్యులు పబ్బతి రవికుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండి స్వామివారికి ప్రత్యేక అలంకరణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో నిర్వహించి గురుపౌర్ణమి వేడుకలకు మధిర మండలం నుండి కాక పరిసర మండలాలు ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్వహించి అన్న వితరణ కార్య క్రమంలో పాల్గొన్నారు. అలాగే మధిర పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీ సాయిబాబా ఆలయం వద్ద కూడా ప్రత్యేక పూజలు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. నియోజకవర్గ పరిధిలోని మండలాలలోని శ్రీ షిరిడి సాయి ఆలయాలలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో భక్తి పారవశ్యం

## బాణాపురంలో భక్తులకు పండ్ల పంపిణీ



**ముదిగొండ ప్రభాతవార్త** ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో గురు పౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు పర్సగని వెంకటేష్, తునికిపాటి శ్రీను, బాణాల కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువులను, స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పండ్లను పంపిణీ చేసి తమ భక్తిని చాటుకున్నారు. గ్రామానికి చెందిన మహిళలు, యువకులు, వృద్ధులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. భక్తులందరూ స్వామివారికి నమస్కరించి ఆశీర్వాదాలు పొందడంతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగింది.

## పీవీకే5 ఇంక్లైన్‌లో జీఎం షాలెమ్ రాజుకు ఆత్మీయ వీడ్కోలు

**రుద్రంపూర్, జూలై 29 ప్రభాతవార్త:**

ఈ నెల 31న పదవీ విరమణ పొందనున్న సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెమ్ రాజుకు పీవీకే5 ఇంక్లైన్‌లో బుధవారం ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. వక్తలు మాట్లాడుతూ 37 ఏళ్ల సుదీర్ఘ సేవాకాలంలో బొగ్గు ఉత్పత్తి, భద్రత, క్రమశిక్షణ, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో పీవీకే5 ఇంక్లైన్ ఏజెంట్ రామ్ భరోస్ మెహతో, మేనేజర్ పి. రవికిరణ్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, గ్రూప్ ఇంజనీర్ గోదావరి శ్రీనివాసరావు, సేఫ్టీ ఆఫీసర్ అనిల్ సాగర్, వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# దక్షిణ అయోధ్యలో దమ్మక్క భక్తి వైభవం

**భద్రాచలం, జూలై 29 (ప్రభాత వార్త)**

దక్షిణ అయోధ్యగా ఖ్యాతి గాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆషాఢ శుద్ధ పూర్ణిమ సందర్భంగా మరోసారి అపూర్వ ఆధ్యాత్మిక వైభవానికి వేదికైంది. శ్రీరాముని తొలి భక్తురాలిగా ఆరాధించబడే పోకల దమ్మక్క జ్ఞాపకార్థం నిర్వహించిన శోభాయాత్ర మునుపెన్నడూ లేని రీతిలో భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా బుధవారం అంగరంగ వైభవంగా సాగింది. భద్రాచలం పురవీధులన్నీ “జై శ్రీరాం“ నినాదాలతో మారుమోగి, క్షేత్రం అంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ఈ మహోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు







శ్రీరామ భక్తుడు, భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనం కృష్ణ ప్రత్యేక చొరవ తీసుకోగా, ముర్ల రమేష్ విశేషంగా కృషి చేశారు. దేవస్థానం అధికారుల సహకారంతో గిరిజన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రత్యేకంగా తొమ్మిది ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. ఈ ఏర్పాట్లతో వందలాది మంది గిరిజన భక్తులు స్వామివారి దర్శనం, శోభాయాత్ర, ఉత్సవాల్లో పాల్గొనే అదృష్టాన్ని పొందారు. వేదపండితుల వేదఘోషలు, మంగళ వాయిద్యాలు, భజనలు, హరినామ సంకీర్తనలు, కోలాటాలు, గిరిజనుల సంప్రదాయ కొంగు నృత్యాలు, డోలు వాయిద్యాల నడుమ సాగిన శోభాయాత్ర భద్రాచలం పురవీధులకు ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చింది. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న గిరిజన కళా బృందాల ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గిరిజన భక్తులు అడవుల నుంచి తీసుకొచ్చిన పూలు, పండ్లు, పవిత్ర కానుకలను శ్రీ సీతారాముల పాదాల వద్ద సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. పోకల దమ్మక్క చూపిన శ్రీరామ భక్తి మార్గాన్ని స్మరించుకుంటూ వేలాది మంది భక్తులు స్వామివారి నామస్మరణలో పాల్గొన్నారు. అనంతరం మారుతి సదనంలో నిర్వహించిన శ్రీ సీతారాముల నిత్య కళ్యాణ మహోత్సవంలో గిరిజన భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు.



స్వామివారి దివ్య ఆశీస్సులు పొందేందుకు భక్తులు పోటెత్తగా, ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదరరావు, భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనం కృష్ణ దంపతులు, ముర్ల రమేష్, వేదపండితులు, ఆలయ అర్చకులు, దేవస్థానం అధికారులు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. పోకల దమ్మక్క సేవా స్ఫూర్తిని, గిరిజన సంస్కృతి గొప్పతనాన్ని, శ్రీరామ భక్తి వైభవాన్ని ఒకే వేదికపై ఆవిష్కరించిన ఈ మహా శోభాయాత్ర భద్రాచలం చరిత్రలో మరో చిరస్మరణీయ ఆధ్యాత్మిక అధ్యాయంగా నిలిచిందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# చుంచుపల్లి ప్రగతికి అధికారుల గండి

**అభివృద్ధిలో పాతాళానికి**
**సమీక్షల్లో ప్రహసనానికి!**
**ఎంపీడీవో వైఫల్యం..**
**లోపించిన సమన్వయం**
**మండల అధికారుల**
**భారీ గైర్హాజరు**
**ఆరుగురు**
**సర్పంచులతోనే నాటకం**
**ప్రజా సమస్యలకు పాతర**
**ఎజెండా లేదు.. చర్చా లేదు!**
**సంతకాలకే పరిమితమైన**
**చుంచుపల్లి సమీక్ష సమావేశం**

**చుంచుపల్లి జూలై 29 ప్రభాతవార్త.**

అభివృద్ధి పటంలో వెనుకబడిన చుంచుపల్లి... ఒకవైపు గ్రామీణ ప్రాంతాల సమగ్ర స్వరూపాన్ని మార్చేందుకు, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుంటే.. క్షేత్రస్థాయిలో అధికారుల అలసత్వం, బాధ్యతారాహిత్యం వల్ల చుంచుపల్లి మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోతోంది. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వెలికితీసి, వాటికి పరిష్కార మార్గాలు చూపాల్సిన మండల పరిషత్ సమీక్ష సమావేశాలు కేవలం “కాగితపు నాటకాలు“గా మారిపోతున్నాయనే తీవ్ర విమర్శలు




వ్యక్తమవుతున్నాయి.

**ఎంపీడీవో వైఫల్యం.. లోపించిన సమన్వయం..**

చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సమీక్ష సమావేశం మండల యంత్రాంగం యొక్క నిరక్ష్యాన్లికి అద్దం పట్టింది. సమావేశం నిర్వహణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (లీశిదీవీ) పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సమీక్ష సమావేశానికి సంబంధించిన సమాచారాన్ని మండల స్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు ముందస్తుగా, సరిగ్గా చేరవేయడంలో ఎంపీడీవో వైఫల్యం చెందారు .వివిధ శాఖల మధ్య వారధిగా ఉండి సమావేశాన్ని జయప్రదం చేయాల్సిన అధికారే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో సమావేశ ఉద్దేశమే దెబ్బతింది. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడమే కాకుండా, సమీక్ష సమావేశాల పట్ల తీవ్ర నిరక్ష్యం వహిస్తు పాలనను గాలికి వదిలేశారు అని స్థానిక ప్రజాప్రతినిధుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీ కుర్చీలే దర్శనం..

**మండల అధికారుల గైర్హాజరు**

ఈ సమీక్షా సమావేశానికి వివిధ శాఖలకు చెందిన కీలకమైన మండల స్థాయి అధికారులు కనీసం ముఖం కూడా చాటలేదు. పశుసంవర్ధక శాఖ, అటవీశాఖ, మత్స్యశాఖ, విద్యాశాఖ నుండి సమాధానం చెప్పే నాథుడే లేదు. రైతుల సమస్యలు, విద్యుత్ కోతలు, సీజనల్ వ్యాధులపై చర్చించేందుకు ఆయా శాఖల అధికారులు హాజరుకాకపోవడంతో వారి కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందామని ఆశతో వచ్చిన ప్రజాప్రతినిధులకు అధికారుల గైర్హాజరు తీవ్ర నిరాశను, అసహనాన్ని కలిగించింది.

**ఆరుగురు సర్పంచులతోనే మమ.. ఎజెండాకు మంగళహారతి!**

మండలంలో 18 గ్రామాలు, 18 సర్పంచులు ఉండగా, కేవలం ఆరుగురు సర్పంచులతోనే హడావుడిగా భేటీ నిర్వహించి మమ అనిపించారు. కనీస కోరం లేకపోయినప్పటికీ సమావేశాన్ని రద్దు చేయకుండా, ఏదో ఒకలా ముగించాలనే ధోరణిలోనే నిర్వాహకులు వ్యవహరించారు. అంతేకాకుండా, సమావేశం కోసం ముందస్తుగా రూపొందించిన ఎజెండాలోని ప్రధాన అంశాలపై కనీసం చర్చ కూడా ప్రారంభించలేదు. కీలక అంశాలన్నింటినీ పక్కనబెట్టి, కేవలం హాజరు పట్టికపై ఆరుగురితో సంతకాలు చేయించుకుని సమావేశం ముగిసిందని ప్రకటించడం అధికారుల దిగజారుడుతనానికి నిదర్శనమని ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు. చుంచుపల్లి మండలంలో అభివృద్ధి కుంటుపడటానికి, నిధులు సద్వినియోగం కాకపోవడానికి అధికారుల ఈ తరహా అలసత్వమే కారణమని స్పష్టమవుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని ప్రత్యేక చొరవతో చుంచుపల్లి మండలం పై దృష్టి సారించి మండల అభివృద్ధికై చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు ఆశావాహం వ్యక్తం చేశారు.

## 14వ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**ఎమ్మెల్యేకు కార్పొరేటర్ కూరపాటి సుధాకర్ రాజు వినతి**

**కొత్తగూడెం టౌన్, జూలై 29 ప్రభాతవార్త:**

కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ రామవరం సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి పెండింగ్‌లో ఉన్న పనులను చేపట్టాలని కోరుతూ 14వ డివిజన్ కార్పొరేటర్ కూరపాటి సుధాకర్ రాజు బుధవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఎమ్మెల్యేను కలిసి డివిజన్‌లో నెలకొన్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గతంలోనే స్థలం కేటాయించిన లిక్కర్ గోదాం, సివిల్ సప్లై గోదాం, ఆర్టీవో కార్యాలయ భవనాల నిర్మాణాలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యాలయాలు ఏర్పాటు అయితే రామవరం ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. అలాగే గోధుమవాగు వంతెన నుంచి రామవరం సింగరేణి ఆటో వర్క్‌షాప్ డివైడర్ వరకు రహదారి మధ్యలో డివైడర్ నిర్మించాలని, ప్రస్తుతం సెంట్రల్ లైటింగ్ పోల్స్ మధ్య సుమారు కిలోమీటరు దూరం ఉండటంతో రాత్రి వేళల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల అదనపు సెంట్రల్ లైటింగ్‌తో పాటు జాతీయ రహదారిపై అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విట్టల్‌నగర్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, మెయిన్ రోడ్డులో యాదగిరి ఇంటి నుంచి ఫిరోజ్ ఇంటి వరకు సుమారు 600 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. 14వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కూరపాటి సుధాకర్ రాజు ఎమ్మెల్యేను కోరారు.



# కాన్‌రాయ్ స్కూల్ విద్యార్థులకు లెఫ్టినెంట్ గవర్నర్ ప్రశంసలు

## విద్యా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న గవర్నర్ మనోజ్ సిన్హా

**ఖమ్మం విద్యా విభాగం జూలై 29, ప్రభాత వార్త:**

ఖమ్మం నగరంలోని కార్పొరేషన్ పరిధి వెలుగుమట్లలో ఉన్న కాన్‌రాయ్ స్కూల్‌ను జమ్మూ అండ్ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం సందర్శించారు. గవర్నర్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేరళ నుంచి ప్రత్యేకంగా వచ్చిన బ్యాండ్ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో గవర్నర్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏకశిల గణపతి



విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎఫ్‌ఎం పోడ్‌కాస్ట్ స్టూడియోను గవర్నర్ ప్రారంభించారు. అనంతరం స్కూల్ న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించి, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షి ంచారు. ఇన్వెస్టిచర్ సెరిమనీ (విద్యార్థి నాయకత్వ బాధ్యతల ప్రదానోత్సవం)లో భాగంగా విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు నాగబత్తిన భాస్కర్, పెసర ప్రభాకర్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ, ప్రతి శనివారం నిర్వహిస్తున్న "నో బ్యాగ్ డే" కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ తనను ఎంతో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తన నాయనమ్మ నామ వరమ్మ పేరు మీద, లాభాపేక్ష లేకుండా చిన్న వయస్సులోనే విద్యాసంస్థను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో శిఖరాలను అధిరోహించాలని, చదువు ప్రాముఖ్యతను గుర్తించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ మధు, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, నామ శ్రేయోభిలాషులు, డాక్టర్లు, లాయర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కర్కశ పాలన

## ప్రజల ప్రయోజనాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడి

## బిఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

**ఖమ్మం గాంధీ చౌక్, (ప్రభాతవార్త )జూలై 29.**



ఖమ్మం 3 టౌన్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మున్నేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్ రాత్రికి, రాత్రే కూల్చి వేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అనీ ఖమ్మం నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు తీవ్రంగా విమర్శించారు. ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి రాజకీయ కక్ష సాధింపు తోనే ఈ చర్యకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.గతంలో ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరావు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో ఇదే మున్నేరు నదిపై ఐదు చెక్ డ్యాములు నిర్మించాలని గుర్తు చేశారు. అప్పుడు కనిపించని వరద ముప్పు ఇప్పుడు ఒక్క ఈ చెక్ డ్యామ్ కు ఎలా వస్తుందని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె సి ఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అన్న మాటలు అమలు చేస్తున్నట్టుగా ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ జయకుమార్ చేపట్టిన అభివృద్ధి పనుల ఆనవాళ్లను కూడా చెరిపేయాలని కుట్ర తో ఈ చెక్ డ్యామ్ కూల్చి వేశారని ఆరోపించారు. పజల పక్షాన గులాబీ సైనికులుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజలను చైతన్యం పరుస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖ, మాజీ సోడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ భక్తుల మురళీ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు మక్బుల్, తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, కూరాకుల వలరాజు, వల్ల రోస్ లీన, ముక్కాల రాజేష్, పాలడుగు పాపారావు, మెంతుల శ్రీశైలం, మిర్చి దిగుమతి శాఖ కార్యదర్శి ఎర్ర అప్పారావు, ఓజెడ్ల రామ్మోహన్, మాజీ కౌన్సిలర్లు కొప్పర నరసింహారావు, దడల రఘు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై బీజెపి దివాళాకోరు రాజకీయాలు

## డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం, జూలై 29, ప్రభాత వార్త :**



జంతర్ మంతర్ వేదికగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేసిన విమర్శలు వారి రాజకీయ దివాళాకోరుతనానికి, ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేని అసమర్థతకు నిదర్శనమని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భావి భారత పౌరులైన విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటమాడుతూ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక వ్యక్తిగత విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు.దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల ఆత్మహత్యలు, ఆర్థిక అసమానతలు, మహిళల భద్రత వంటి కీలక అంశాలపై ప్రజలు సమాధానం కోరుతుంటే, వాటిని పక్కనబెట్టి రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని చౌకబారు రాజకీయాలు చేయడం బీజేపీ వైఫల్యాన్ని బయటపెడుతోందన్నారు. అబద్ధాలను పదేపదే ప్రచారం చేస్తే అవే నిజాలవుతాయని బీజేపీ భ్రమపడుతోందని విమర్శించారు.రాహుల్ గాంధీ దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం నిరంతరం గొంతెత్తుతున్న నాయకుడని, ఆయన లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వ్యక్తిగత దాడులకు దిగడం అధికార పార్టీ బలహీనతకు నిదర్శనమన్నారు. ప్రజల సమస్యలపై చర్చించకుండా ప్రతిపక్షంపై బురదజల్లడం ద్వారా తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజల తీర్పు అన్నింటికంటే గొప్పదని, అహంకారం, అసత్య ప్రచారం, వ్యక్తిగత దూషణలతో రాజకీయాలు చేసే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని నూతి సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి రాజ్యాంగ పరిరక్షణ, ప్రజా సంక్షేమం కోసం తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు.

# సరిలేరు నీకెవ్వరు..!

## 36 ఏళ్లుగా హోంగార్డు విభాగంలో విశేష సేవలు నేడు హోంగార్డు ప్లాటూన్ కమాండర్ గా పదవీ విరమణ చేయనున్న శ్రీనివాసరావు

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



ఖమ్మం హోం గార్డ్ యూనిట్ లో ప్లాటూన్ కమాండర్ గా విధులు నిర్వహిస్తున్న పెనుమాల శ్రీనివాసరావు గురువారం పదవి విరమణ చేయనున్నారు. గత 36 ఏళ్ల క్రితం హోంగార్డుగా విధుల్లోకి చేరిన ఆయన ఖమ్మం జిల్లాలో ఖమ్మం వన్ టౌన్ టూ టౌన్ 3 టౌన్ కోర్టు తదితర విభాగాల్లో పనిచేసి విశేష సేవలు అందించారు. కరోనా సమయంలో ను విధుల్లో అంకితభావంతో సేవలందించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. హోంగార్డు యూనిట్లో ప్లాటూన్ కమాండర్ గా విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ పోలీస్ శాఖలోని ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. తన పనితీరుతో అధికారుల నుంచి క్యాష్ రివార్డులు ప్రశంస పత్రాలు ఎన్నో అందుకున్నారు. తాను విధులు నిర్వర్తించిన ప్రతి చోట తనదైన శైలితో ముందుకు సాగుతూ 36 ఏళ్ళు గా విశేష సేవలు అందించి గురువారం పదవి విరమణ చేయనున్నారు.




# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు విఫలం

## మాజీ మంత్రి పువ్వాడ

## బీఆర్ఎస్ పోరాటంతోనే నంది మేడారం, గాయత్రి పంప్ హౌస్‌లు తిరిగి ప్రారంభం

## కాళేశ్వరం తెలంగాణకు జల ప్రాణేశ్వరం



**ఖమ్మం అర్బన్,జులై(ప్రభాత వార్త )**

కేసీఆర్‌పై రాజకీయ విద్వేషంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పన్నిన కుట్రలు విఫలం అయ్యాయని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కేటీఆర్, హరీశ్ రావు నాయకత్వంలో పార్టీ చేపట్టిన అవిశ్రాంత పోరాటం, ప్రజల తరఫున చేసిన నిరంతర ఒత్తిడి ఫలితంగానే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన నంది మేడారం, గాయత్రి పంప్ హౌస్‌ల మోటార్లను తిరిగి ప్రభుత్వం ప్రారంభించాల్సి వచ్చిందని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జల ప్రాణాధారం అని, రాష్ట్ర భవిష్యత్తు నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని దూరదృష్టితో కేసీఆర్ ఈ మహత్తర ప్రాజెక్టును నిర్మించారని వరుస కరువు పరిస్థితులు, వర్షాభావ పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రజలకు సాగు, తాగునీటి భద్రత కల్పించడంలో కాళేశ్వరం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ప్రజల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్వహించి, అన్ని పంప్ హౌస్‌లు, పంపింగ్ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగం, ప్రజల నీటి అవస~రాలను తీర్చడంలో కాళేశ్వరం ప్రాజెక్టు మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని అజయ్ కుమార్ కోరారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ మార్కెటింగ్ అవగాహన

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త )**



ఖమ్మం జిల్లా కేంద్రంలో ఎం స్ ఎం ఈ డి ఫ్ ఓ , హైదరాబాద్ సమన్వయంతో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారుల కోసం మార్కెటింగ్ బ్రాండింగ్ పై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించదం జరిగింది, మార్కెటింగ్ ,ఫైనాన్షి యల్ లిటరసీ, ఈ కామర్స్ మరియూ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ డెవలప్ మెంట్ పై అవగాహన ఇవ్వడం జరిగింది . అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్ కుమార్ ఎం స్ ఎం ఈ డి ఫ్ ఓ హైదరాబాద్,రవి ప్రసాద్,ఎల్ డి ఎం , ఎన్ స్ డి సి కోఆర్డినేటర్ శ్రీ ప్రశాంత్,ఐ పి పి బి మేనేజర్ శ్రీ రాజేష్, ఐపిఓ శ్రీ పృథ్వీ, , జేఎస్ఎస్ డైరెక్టర్ శ్రీ రాధా కృష్ణ, ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ పవన్ ,మార్కెటింగ్ నిపుణుడు శ్రీ పుష్యమిత్ర పాల్గొన్నారు.

# నామా తల్లిదండ్రుల స్మృతి వనాన్ని సందర్శించిన లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా

**ఖమ్మం గాంధీ చౌక్, (ప్రభాతవార్త )జూలై 29.**



జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం ఖమ్మం పర్యటనలో భాగంగా రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలో ఉన్న నామా ముత్తయ్య వరమ్మ స్మృతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తల్లిదండ్రులు నామ ముత్తయ్య వరమ్మ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీ సందర్శించి, నామా ముత్తయ్య, వరమ్మ జీవిత విశేషాలు సమాజానికి అందించిన సేవలు గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. అక్కడ ప్రదర్శించిన అరుదైన చిత్రాలను పరిశీలించారు. ఆ గ్యాలరీ ఫోటోల విశేషాలను నామా సోదరులు సీతయ్య వివరించారు. మృతి వనంలో ఏర్పాటు చేసిన మొక్కలను, పరిసరాలను పరిశీలించి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.

## నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో విస్తృత తనిఖీలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 29:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం,అశ్వాపురం సిఐ ఎల్లయ్య సూచనల మేరకు బుధవారం అశ్వాపురం మండలంలో పోలీసులు గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గంజాయి సేవించడం, విక్రయించడం,అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలపై వచ్చిన ముందస్తు సమాచారం ఆధారంగా అనుమానిత ప్రాంతాలు,విద్యాసంస్థల పరిసరాలు, కిరాణా దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌ను వినియోగించారు.డాగ్ స్క్వాడ్ సహాయంతో గంజాయిని ఎక్కడ దాచి ఉంచినా సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని అశ్వాపురం ఎస్ఐ రాజేష్ తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా,విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే ఈ ప్రత్యేక



తనిఖీల ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే అశ్వాపురం పోలీసులకు అందించాలని ప్రజలకు ఎస్ఐ రాజేష్ విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

## ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ**

**.అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 29**

:రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలప్పుడు డిక్లరేషన్ ల పేరుతో యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని తెలంగాణా భవన్ నందు బుధవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు తెలంగాణా కు వచ్చి డిక్లరేషన్ ల పేరుతో విద్యార్థి,నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఎటుపోయాయని, అధికారంలోకి రాగానే ఇస్తానన్న 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని డిక్లరేషన్ ల పేరిట యువతను మభ్యపెట్టి ఈ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.అదే విధంగా ప్రతి నిరుద్యోగికి నెలకు 4000 రూపాయలు నిరుద్యోగ భృతి




ఇస్తామని,చదువుకునే విద్యార్థులకు విద్యా భరోసా కార్డు ఇస్తామన్నారని, విద్యార్థినిల కు స్కూటీలు ఇస్తామని ప్రగల్భాలు పలికి అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటినా ఇంతవరకు ఒక్క హామీ కూడా అమలు చేయకుండా యువతను మోసం చేశారన్నారు.యువత తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోయిన సందర్భాలు ఉన్నాయని,ఇప్పటికైనా విద్యార్థి,నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని,లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యువత చేతుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## నెల్లిపాక పాఠశాల లో గురు పౌర్ణమి కార్యక్రమం

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 29:**

నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్క శంకర్ అధ్యక్షతన పాఠశాల లో గురు పౌర్ణమి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నెల్లిపాక పంచాయతీ సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసేది గురువులేనని, అలాంటి గురువులకు సమాజంలో ఎనలేని గుర్తింపు ఉందని వారిని గౌరవించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.హెవీ వాటర్ ప్లాంట్ అశ్వాపురం రిటైర్డ్ ఉద్యోగి పెదిరెడ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని,తరగతి గది నుంచే శాస్త్రవేత్తలు తయారవుతారని, ఉపాధ్యాయుల నుంచి అపార జ్ఞానాన్ని పొందాలని సూచించారు. ఈ



సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను శాలువాతో గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అక్కిన శ్రీనివాసరావు,రామా రావు,బిక్కసాని సత్యనారాయణ,గొర్రె ముచ్చు వెంకటరమణ,భువన్, పాఠశాల ఉపాధ్యాయులు దివ్య శ్రీ,రాంబాబు, శ్రీనివాసరావు,మున్నా లాల్,మంగయ్య,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే పాయం.

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 29:**



అశ్వాపురం గ్రామం కాల్వ బజార్‌కు చెందిన చెట్టి రాంబాయి వైద్య చికిత్స నిమిత్తం 3 లక్షల విలువైన ఎల్ఓసీ ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండల యువజన నాయకుడు షారుఖ్ ద్వారా వారి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు.ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సకు ఇబ్బంది పడే పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఎస్ఐఆర్ నమోదులో ఓటర్లు పాల్గొనేలా చూడాలి

**.పినపాక, ప్రభాత వార్త, జులై 29.**

ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో మండల పరిధిలోని ప్రతి ఓటర్ పాల్గొనేలా బిజెపి గ్రామ బిఎల్ఏ 2 లు అవగాహనా కల్పించాలని బిజెపి ఎస్ఐఆర్ మండల ఇన్చార్జి శివ సూచించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు దూళిపూడి శివప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన బిజెపి గ్రామ బిఎల్ఏ 2 ల సమావేశంలో పాల్గొన్న అయన ఎస్ఐఆర్ కి సంబంధించిన నమోదు కార్యక్రమంను శక్తి కేంద్ర ఇన్చార్జిలతో పార్టీ బి.ఎల్.ఏ2 లతో కలిసి బిఎల్ఓ లను కలిసి ఓటర్ జాబితాను తెలుసుకోవడం జరిగింది.కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు దంతులూరి రామచంద్రరాజు, మండల ప్రధాన కార్యదర్శులు పొన్నగంటి రామకృష్ణ,పాటిబండ్ల శ్రీను,కార్యదర్శులు పొన్నగంటి సతీష్ కుమార్,శ్రీకాంత్, సమ్మయ్య,లావణ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## వర్షాల నేపథ్యంలో వాగుల ప్రవాహాల పరిశీలన

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29:**

మణుగూరుమండల పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సమితి సింగారం పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ వర్ష ప్రభావిత ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. గ్రామంలో ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలతో పాటు రోడ్లపై ఏర్పడిన గుంతలను వారు ప్రత్యక్షంగా తిలకించారు. గ్రామస్తులు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, వాగులు దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణిలో వాహన నిర్వహణ టెండర్ ఆహ్వానం

**మణుగూరు ఏరియా ఏజీఎం (పర్సనల్ ) ఎస్ రమేష్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29:**

సింగరేణి కేలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియాలో వాహన నిర్వహణ కొరకు ఓపెన్ టెండర్ ఆహ్వానిస్తున్నట్లుఏరియా ఏజీ ఎం (పర్సనల్ ) ఎస్ రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మణుగూరు ఏరియాలోని ఏఎస్ఓ ఆఫీస్ పరిధిలో ఖి6+1 సీటింగ్ ఏసీ జు। సివి 2 వీల్ డ్రైవ్ టౌన్ అండ్ కంట్రీ ఏసీఖి వాహనం నిర్వహణ కోసం దరఖాస్తులు కోరుతున్నారు.ఆసక్తి ఉన్నవారు వచ్చే నెల 5వ తారీకు సాయంత్రం 4:30 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు రూ. 2000 ఈఎండీ చెల్లించాల్సి ఉంటుందని, కాంట్రాక్ట్ కాలపరిమితి 5 సంవత్సరాలు అని పేర్కొన్నారు. పూర్తి వివరాలు, నిబంధనల కోసం సింగరేణి అధికారిక వెబ్‌సైట్ లో టెండర్స్ సెక్షన్ చూడవచ్చని ఆయన తెలిపారు.




## మణుగూరులో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29:**



మణుగూరులో గురు పౌర్ణమి వేడుకలు స్థానిక సాయినగర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బాబాకు ప్రత్యేక పూజలు, అలంకారాలు చేపట్టగా, భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకున్నారు. ఉదయం నుంచి వర్షం పడుతుండటంతో గతంతో పోలిస్తే భక్తుల రద్దీ కొంత తగ్గింది. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు



**మణుగూరు, ప్రభాతవార్త జూలై 29:**

మణుగూరుమండలం లోని జయశంకర్ నగర్‌లో గల శ్రీ శ్రీ శ్రీ అనంత సద్గురు ఆత్మబోధ అమృత గాయత్రి జ్ఞానపీఠం లో బుధవారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.జ్ఞానపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ అక్కినేపల్లి దయానిధి వసంతచార్యులు, ఆధ్యాత్మిక, యోగ గురువుల పర్యవేక్షణలో సత్సంగం, గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమాత గాయత్రి అమ్మవారి పూజ, హోమంతో పాటు గీతా ప్రవచనాలు, ఆత్మబోధ కార్యక్రమాలు చేపట్టారు. మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్ తన కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకుని భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ గౌరీప్రసాద్, సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, పట్టణ ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణీ.

**పినపాక, ప్రభాత వార్త, జులై 29**

.మండల పరిధిలోని తోగ్గుడెం గ్రామంలోని జీఎస్ఎస్ చైల్డ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం 90 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు,నోట్‌బుక్స్, పలకలు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ యుపిఎస్ తోగ్గుడెం ప్రధానోపాధ్యాయులు సతీష్ విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులు విద్యలో రాణించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పి రాము, మురళీకృష్ణ రెడ్డి, తోగ్గుడెం సెంటర్ ఇన్‌చార్జ్ బడే సాగర్, ఉపాధ్యాయురాలు మైప రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రికవరీ ఓకే... పనిష్మెంట్ సంగతేంటి..

**ఇల్లందు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (ఓల్డ్)**

**అవకతవకలపై స్పందించిన అధికారులు**

**కాజేసిన విద్యార్థుల సొమ్ము రికవరీ**

**విద్యార్థుల సొమ్మును కాజేసిన వారిపై చర్యలు ఉండవా..??**

**ముడుపులకు తలొగ్గి.. సస్పెన్షన్ నిలుపుదలనా..?**

**అవకతవకలకు పాల్పడ్డ వారిపై చర్యలు...**

**మిగతా వాళ్ళకి హెచ్చరిక అవుతాయి.**




**ఇల్లందు, జులై 29, ప్రభాతవార్త:** ఇల్లందు పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (ఓల్డ్)లో జరిగిన ఆర్థిక అవకతవకల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకు సంబంధించిన నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, అక్రమంగా వినియోగించ బడినట్లు గుర్తించిన మొత్తాన్ని రికవరీ చేసినట్లు సమాచారం. అయితే, "రికవరీతోనే బాధ్యత ముగిసిపోతుందా..? లేక తప్పు చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు కూడా ఉంటాయా..?" అనే ప్రశ్నలు ఇప్పుడు తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. కాజేసిన విద్యార్థుల సొమ్ము రికవరీ... విద్యార్థుల సొమ్మును కాజేసిన వారిపై చర్యలు ఉండవా..? విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేయడం చిన్న విషయం కాదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విచారణలో అవకతవకలు జరిగినట్లు తేలి, సొమ్ము రికవరీ చేసినట్లయితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన ఉద్యోగుల నుంచి డబ్బు తిరిగి వసూలు చేయడం ఒక భాగం మాత్రమేనని, కానీ బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే ప్రమాదం ఉందని పలువురు విద్యావేత్తలు పేర్కొంటు న్నారు. ముడుపులకు తలొగ్గి... సస్పెన్షన్ నిలుపుదలనా..? ఈ వ్యవహారంలో అవకతవకలకు పాల్పడిన వారిపై సస్పెన్షన్ లేదా ఇతర శాఖాపరమైన చర్యలు ఎందుకు కనిపించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విచారణ పూర్తయి, రికవరీ జరిగినప్పటికీ చర్యలు మాత్రం కనిపించక పోవడంతో తల్లిదండ్రుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "రికవరీ జరిగిందంటే తప్పు జరిగినట్లే కదా... మరి తప్పు చేసిన వారిపై చర్యలు ఎందుకు లేవు?" అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో లోపాయికారీ ఒప్పందాలు ఏమైనా జరిగాయా అనే అనుమానాలను కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. అవకతవకలకు పాల్పడ్డ వారిపై చర్యలు... మిగతా వాళ్లకు హెచ్చరిక అవుతాయి ప్రభుత్వ పాఠశాలల్లో, ఆశ్రమ విద్యాసంస్థల్లో నిధుల వినియోగంపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టాలంటే బాధ్యులపై కఠిన చర్యలు తప్పనిసరి అని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సస్పెన్షన్, చార్జ్ మెమోలు, శాఖాపరమైన విచారణ వంటి చర్యలు తీసుకుంటేనే ఇతర ఉద్యోగులకు కూడా ఇది హెచ్చరికగా మారుతుందని వారు పేర్కొంటు న్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నిధులను ఎవరైనా దుర్వినియోగం చేస్తే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. లేకపోతే రికవరీ పేరుతో వ్యవహారాలను ముగించేస్తున్నారనే విమర్శలు మరింత పెరిగే అవకాశం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. తల్లిదండ్రుల ఆరోపణలను తప్పు అని నిరూపించాలంటే చర్యలే మార్గం విద్యార్థుల తల్లిదండ్రులు చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని నిరూపించాలన్నా, విచారణలో బాధ్యులు ఎవరూ లేరని చెప్పాలన్నా సంబంధిత అధికారులు పూర్తి వివరాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఎంత మొత్తం రికవరీ చేశారు? ఎవరి నుంచి వసూలు చేశారు? విచారణ నివేదిక ఏమి చెబుతోంది? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. పీఓ గారు చర్యలు తీసుకుంటారా..?ఇప్పుడు అందరి దృష్టి ఐటీడీఏ పీఓ కార్యాలయంపైనే నిలిచింది. విచారణలో అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై సస్పెన్షన్ సహా కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటారా? లేక రికవరీతోనే వ్యవహారాన్ని ముగిస్తారా? అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. విద్యార్థుల సంక్షేమ నిధుల దుర్వినియోగం వంటి అంశాల్లో కఠిన వైఖరి అవలంబించినప్పుడే ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందని, ఈ వ్యవహారంలో బాధ్యులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తల్లి దండ్రులు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం ఇల్లందు పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది.

# మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

**ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్షించిన**

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**





**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై వివిధ శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, వివిధ దశల్లో ఉన్న ఇళ్ల పనులు, పునాదుల స్థాయి నుండి పైకప్పు వరకు నిర్మాణాల ప్రగతి, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలు, నిధుల వినియోగం వంటి అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు నత్తనడకన సాగుతున్న చోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీదేవి ఎస్సై తిరుపతి, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ సర్పంచులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# లేడీస్ క్లబ్ లో ఆషాఢ మాస గోరింటాకు పండగ

**ఇల్లందు అర్బన్, జూలై 29, ప్రభాతవార్త:**



సింగరేణి ఇల్లందు ఏరియా వైసీఓఏ క్లబ్‌లో లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు వి. రమ ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని సాంప్రదాయ బద్ధంగా గోరింటాకు అలంకరించుకుని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా వి. రమ మాట్లాడుతూ,ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. గోరింటాకు మహిళల సౌభాగ్యం, ఆరోగ్యం, శుభానికి సంకేతంగా భావిస్తారని, ఇది శరీరంలోని వేడిని తగ్గించి వర్షాకాలంలో వచ్చే కొన్ని చర్మ సమస్యల నుంచి రక్షణ కల్పించడంలో కూడా ఉపయోగపడుతుందని చెప్పారు. ఆషాఢ మాసంలో గోరింటాకు ధరించడం ద్వారా అమ్మవారి అనుగ్రహం లభిస్తుందనే విశ్వాసం మహిళల్లో ఉందని పేర్కొన్నారు. గోరింటాకు మహిళల సౌందర్యాన్ని పెంపొందించడమే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు చాటిచెప్పే అందమైన కళ అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మహిళల కోసం గోరింటాకు పోటీలు నిర్వహించారు. అందంగా, ఆకర్షణీయంగా గోరింటాకు అలంకరించుకున్న వారిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసి అభినందించారు. పోటీల నిర్వహణను సుశీల, లత, శ్యామల వారి సమన్వయంతో చేపట్టగా, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి వి. రమ విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.

# జీఎం శాలెం రాజుకు ఐఎన్‌టీయూసీ ఘన సన్మానం

**రుద్రంపూర్, జూలై 29 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా సేవలందించి జూలై 31న పదవీ విరమణ చేయనున్న శాలెం రాజును ఐఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో నాయకులు, ఉద్యోగులు పూలబొకే, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ శాలెం రాజు తన పదవీకాలంలో ఉద్యోగుల సంక్షేమం, వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో విశేష కృషి చేశారని కొనియాడారు. శాలెం రాజు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి నిబద్ధతతో, నిజాయితీతో విధులు నిర్వహిస్తే సింగరేణి మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

*అశ్వారావుపేట అర్బన్, జూలై 29 ప్రభాతవార్త:*

కేంద్ర బిజేపి ప్రభుత్వ విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్య, సిఐటియు జిల్లా అద్యక్షులు కె బ్రహ్మాచారి, వ్యవసాయ కార్మిక సంఘం




జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. ఆగస్టు 10న తలపెట్టిన జైల్ భరోకు సంబంధించి బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ధరలపెరుగుదలను, నిరుధ్యోగం పెరుగుదలను అదుపుచేయటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. భూములు, గనులు, అడవులు, ప్రభుత్వరంగ పరిశ్రమలను కార్పోరేట్ కంపెనీలకు అప్పగిఒచటంలో కేంద్ర ప్రభుత్వం లీనమైపోయిందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే దేశద్రోహులుగా ముద్రవేస్తూ కార్పోరేట్, సోషల్ మీడియా ద్వారా ట్రోల్ చేస్తు ప్రభుత్వం ప్రజలదృష్టిని మల్లిస్తుందని అన్నారు. పలు డిమాండ్‌లతో చేపట్టే ఆగస్టు 10న జైల్ భరోను జయప్రదం చేయాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగరాజు, సీతరాము, పిట్టల అర్జున్, చిరంజీవి, సోడెం ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉపాధ్యాయుల పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలి

**పెండింగ్ లో ఉన్న డి ఏ లను మంజూరు చేయాలి**

**టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్**

*కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఉపాధ్యాయుల పి ఆర్ సి ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డీఏలను సత్వరమే మంజూరు చేయాలని టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్ డిమాండ్ చేశారు. కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని బుధవారం సందర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని, పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ అందించాలని కోరారు. సమావేశంలో టీఎస్ టిటిఎఫ్ జిల్లా నాయకులు సీతారాం, వీరన్న, శంకర్, రమేష్, రాము, మండల ప్రధాన కార్యదర్శి దసరు తదితరు లు పాల్గొన్నారు.



## వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

*దమ్మపేట, జూలై 29 ప్రభాతవార్త:*

ప్రస్తుత ఎలినివో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలు వేసుకోవాలని తహశీల్దార్ ఎం మురళి, ఎంపిడిఓ రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్పెషల్ ఆఫీసర్ రవి కుమార్ అద్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ వారు ప్రస్తుతం ఎల్ నీనో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులకు అనుగుణముగా పంటలు వేసుకోవాలని అన్నారు. ఇరిగేషన్ వారు తెలిపిన సీతారామ ప్రాజెక్టు భూసేకరణ గ్రామ పంచాయతీలు సహకరించాలని, గ్రామ పంచాయతీలకు అధిక విద్యుత్ బిల్లు పడుచున్నందున ఆయా పంచాయతీ లోని అధికారులు వీధిలైట్లు, మోటార్ల వినియోగం పై దృష్టి పెట్టాలని, గ్రామ పంచాయతీల నందు కోతుల, కుక్కల సంఖ్య ఎక్కువగా ఉంటుందని సంబంధిత సర్పంచులు వాటి బారినుండి పడకుండ వాటి సంతానోత్పతి వాక్సిన్ అందుబాటులోకి తేవాలని సంబంధిత వెటర్నరీ వారికి తెలిపారు.



## అభివృద్ధి పనులపై మండల స్థాయి సమీక్ష సమావేశం

*అశ్వారావుపేట రూరల్, జూలై 29 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో అశ్వారావుపేటలో మండల స్థాయి అధికారులతో పాటు గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం సంక్షేమ పథకాల అమలుపై అధికారుల




సమన్వయంతో ముందుకు వెళ్లేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనుల వేగవంతంపై, గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రహదారుల సమస్యలను సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు సేవలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఓ, వివిద గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## వినాయకపురంలో రక్తదాన శిబిరం

*అశ్వారావుపేట రూరల్, జూలై 29 ప్రభాతవార్త:*

మండలంలోని వినాయకపురంలో గురుపౌర్ణమి పురస్కరించుకొని సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 60 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా



బిర్రం మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టేందుకు రక్తం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రహించి, గ్రామానికి చెందిన యువత అంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. రక్తదానం చేసిన యువకులందరికీ ప్రత్యేకంగా పలు రకాల పండ్లను అందజేశారు. అలాగే సమాజంలో స్పూర్తిగా నిలుస్తున్న పలువురు రక్తదాతలను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వైద్యురాలు డాక్టర్ మోనిక, సీహెచ్ గోశేశ్వరరావు, భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గోపాలకృష్ణ, ఎల్‌టీ శ్రీనివాసరావులతో పాటు ఆసుపత్రి సిబ్బంది మేరీ సృజన, శిరీష, మహేష్, ఏడు కొండలు దాతల నుండి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల ప్రసాద్, మురళి, లోకం సాంబశివరావు, ఉప్పుల నాగ మహేశ్వరరావు, బిర్రం ఉదయ్, రొయ్యల సత్యనారాయణ, బిర్రం రాజేష్, సర్పంచ్ కోవ్వాసి రాజు, అశ్విన్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.




## అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న వారికి అండగా ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, జూలై 29 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం హైదరాబాద్ తెలంగాణ సచివాలయంలో నియోజకవర్గానికి చెందిన 278 మంది అనారోగ్య బాధితుల ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను



సంబంధిత అధికారులకు స్వయంగా అందజేశారు. అదే విధంగా అన్నపురెడ్డిపల్లి మండలం జానకిపురం గ్రామానికి చెందిన కట్టం రవి హార్ట్ సర్జరీ కోసం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంలో చికిత్సకు అవసరమైన రూ.2,50,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ చెక్కును స్వయంగా జారె ఆసుపత్రికి వెళ్లి అందజేశారు. దీంతో బాధిత కుటుంబానికి ఆర్థికంగా ఎంతో ఊరట లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య ఖర్చులు భారంగా మారకూడదనే ఆలోచనతో ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. కింది స్థాయి నుంచి వచ్చిన తనకు ప్రజల ఇబ్బందులు స్వయంగా తెలుసని పేర్కొన్నారు. ఏ పదవి లేని సమయంలో కూడా నియోజకవర్గంలో అనేకమందికి సహాయం అందించిన సందర్భాలను గుర్తు చేశారు. రాజకీయాలు పదవులు శాశ్వతం కాదని ఎక్కడ ఉన్నా ప్రజలకు అందించిన మంచి మాత్రమే చిరస్థాయిగా నిలుస్తుందని చెప్పారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కుటుంబ సభ్యుడిలా అండగా ఉంటానని ఎమ్మెల్యే జారె భరోసా ఇచ్చారు.

## ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై బిఆరఎస్ సమీక్ష

*దమ్మపేట, జూలై 29 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తాటిసుబ్బన్నగూడెంలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పురోగతిపై బీఆరఎస్ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ, అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆరఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి సుదీర్ఘంగా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పనుల తీరుపై ఇరువురు నేతలు క్షేత్రస్థాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిన్నటి వరకు ఆన్‌లైన్, డిజిటల్ విధానంలో ఎంత శాతం పరిశీలన పూర్తయిందని, ఇంకా ఏ ఏ ప్రాంతాల్లో ప్రక్రియ పెండింగ్‌లో ఉందనే గణాంకాలను పరిశీలించారు. నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పనులు ఎక్కడెక్కడ మందకొడిగా సాగుతున్నాయో ఆరా తీశారు. అనంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లతో (బీఎలఏ) ఫోన్లలో నేరుగా మాట్లాడారు. నూతన ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి పెండింగ్ పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే బాధ్యతను బీఎలఏలు తీసుకోవాలని ఆదేశించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పగడాల నరేంద్ర, మండల మాజీ అధ్యక్షులు దొడ్డ రమేష్, మండవ సత్య ఉన్నారు.



# జూనియర్ కాలేజీ ఆవరణలో మొక్కలు నాటిన ఫారెస్ట్ సిబ్బంది

## విద్యార్థులచే ప్రతిజ్ఞ

### పులుల సంరక్షణతోనే అడవుల రక్షణ

కారేపల్లి జూలై 29 ప్రభాతవార్త

పులుల సంరక్షణతోనే అడవుల రక్షణ ఆధారపడి ఉంటుందని ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాసరావు అన్నారు. ఇంటర్నేషనల్ టైగర్స్ డే సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఫారెస్ట్ సిబ్బంది కళాశాల అధ్యాపక బృందం సమక్షంలో ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాసరావు మొక్కలు నాటి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ వో మాట్లాడుతూప్రపంచ పులుల దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచవ్యాప్తంగా



ఘనంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం పులుల సంరక్షణ అవసరాన్ని ప్రపంచానికి తెలియజేయడం, వాటి సంఖ్యను పెంపొందించడం సహజ నివాసాలను రక్షి ంచడం. అన్నారు. స్థానిక గిరిజనులు, స్థానిక ప్రజలను భాగస్వాములను చేస్తూ పులుల భవిష్యత్తును సురక్షి తం చేయడం" ఈ సంవత్సరం పులుల దినోత్సవం పాటిస్తున్నట్లు తెలిపారు.పులి భారతదేశపు జాతీయ జంతువు మాత్రమే కాకుండా, అటవీ పర్యావరణ సమతుల్యతను కాపాడే కీలక జీవి. అన్నారు ఇది ఆహార గొలుసులో అగ్రస్థానంలో ఉండే మృగం కావడం వల్ల, అడవుల్లో జీవ వైవిధ్యాన్ని సమతుల్యంలో ఉంచడంలో కీలక పాత్ర వహిస్తుందన్నారు .పులులు ఉన్న అడవులు ఆరోగ్యకరమైన పర్యావరణానికి సూచికలనిఅయితే గత కొన్ని దశాబ్దాల్లో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు.ఈ సమస్యలను ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం 1973లో"ప్రాజెక్ట్ టైగర్" ను ప్రారంభించింది. ఖిప్రాజెక్ట్ టైగర్ఖి అత్యంత విజయవంతమైన సంరక్షణ కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది. దీనివల్ల పులుల సంఖ్య గణనీయంగా పెరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ విజయ కుమారి డి ఆర్ ఓ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఫారెస్ట్ సిబ్బంది అధ్యాపక బృందం ఎన్ ఎస్ ఎస్ పిఓ సుధారాణి విద్యార్థులు పాల్గొన్నారు

# మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫ్రిజ్ వితరణ

### ప్రజల ఇబ్బందులను పరిష్కరించిన దామాదారం గ్రామ సర్పంచ్

కారేపల్లి జూలై 29 ప్రభాతవార్త

ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫ్రిజ్ ను వితరణగా చేసిన దాత వెంకటేశ్వర్లు ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచారని మాదారం గ్రామ సర్పంచ్ ఉమా నరేష్ అన్నారు.సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాధరం సర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏవైనా ప్రమాదాలు జరిగితే వాటికి సంబంధిత వ్యాక్సిన్లు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ఫ్రిజ్జు ఏర్పాటుకు దాతల దాతలు ముందుకు రావాలని సూచించారు. మాదారం గ్రామానికి చెందిన కిలారి వెంకటేశ్వరరావు 20 వేల రూపాయల ఫ్రిజ్ ను అందజేశారు అనంతరం దాత వెంకటేశ్వరావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ ఏఎన్ఎం పుష్ప చందన కాంగ్రెస్ నాయకులు కాసాని లక్ష్మీ ్మనారాయణ వార్డ్ మెంబర్లు శారద అజ్మీర రజిని హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# మొక్కల సంరక్షణ బాధ్యతగా స్వీకరించాలి...

## కాంగ్రెస్ నాయకులు సూరపురెడ్డి

కారేపల్లి జూలై 29 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల సంరక్షణను బాధ్యతగా ప్రతి ఒక్కరు స్వీకరించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ ఆవర



ణలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సూరపు రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే వాతావరణ కాలుష్యం నియంతించవచ్చున్నారు. నేడు నెలకొన్న అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడానికి నేడు నెలకొన్న పరిస్థితులే అన్నారు. మొక్కలు పెంచడం వల్ల పచ్చదనం తో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణ నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రాజు, పంచాయతీ కార్యదర్శి నాగలక్షి ్మ, గ్రామస్తులు దమ్మలపాటి రాంబాబు, మొగిలిచర్ల మల్లికార్జున్ రావు ,పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కామేపల్లి పీహెచ్సీని ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణు మాధవ్ బుధవారం ఆకస్మికంగా త నిఖీ చేశారు.ఈ సంద



ర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అ డిగితెలుసుకున్నారు.అనంతరం ల్యాబ్, ఓపి,ఐపి వార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ రంజిత్ కుమార్, హెచ్ఈ ఓ కే.వెంకటేశ్వర్లు,పీహెచ్ఎన్ స్వర్ణమార్తి భాయి,సూపర్వైజర్ రాధాకృష్ణ,నర్సింగ్ ఆఫీసర్ సిహెచ్ పద్మావతి,దీనా కుమారి, హెల్త్ అసిస్టెంట్ జి.తిరుమలయ్య,ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పండితాపురంలో వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

### దిరిశాల నరేష్ చౌదరి స్వాతి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదానం

### రూ.30 వేలు విలువచేసే పూజా సామాగ్రి అందజేత

కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితాపురం గ్రామం లోని సాయిబాబా మందిరంలో బుధవారం గురు పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు.గురు పౌర్ణమిని పురస్కరించుకొని బాబాకు పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు,హారతులు ఇచ్చారు.బాబాకు ప్రత్యేక అలంకరణ చేశారు.అనంతరం డీ ఎన్ సీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దిరిశాల నరేష్ చౌదరిస్వాతి దంపతుల ఆధ్వర్యంలో సుమారు 1300 మందికి మహా అన్నదానం చేశారు.అదే విధంగా సుమారు రూ.30 విలువ చేసే పంచలోహపు దీపారాధన కుందులను,ఇతర పూజ సామాగ్రిని ఆలయానికి వితరణగా అంద జేశారు.తొలుత డి ఎన్ సి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ స్వాతికి గ్రామ ప్రజలు, భక్తు ల ఆధ్వర్యంలో పూజారి వంగివరపు సీ తారామాంజనేయ శర్మ పూర్ణకుంభంతో ప్రత్యేక స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డి ఎన్ సి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ స్వాతి మాట్లాడుతూ ఆలయ పూర్వ వైభవానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.






# ఘనంగా భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

### హోమోలో పాల్గొన్న బి. రవీందర్ దంపతులు మరియు నల్లమోతు శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు;;

### పూజల అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు

వైరా టౌన్ జూలై 29 (ప్రభాతవార్త)

వైరా పట్టణం లోని సాయి నగర్ లో వున్న సాయి బాబా మందిరం, శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం, గండగల పాడు శిరిడి సాయిబాబా దేవాలయాల్లో బుధవారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి కాకడ హారతి, విశేష పంచామృత సహిత పండ్ల రసాలతో స్వామి వారికి అభిషేకాలు, అలంకారాలు అర్చనలు సాయినాధి హోమము పల్లవి సేవ చావిడి ఉత్సవం అర్చన అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయిబాబా మందిరంలో వచ్చిన భక్తులచే పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బాబా వారికి పాలాభిషేకం నిర్వహించారు. వచ్చిన భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించి గురు పౌర్ణమి విశిష్టతను



వివరించారు. వేద వ్యాస మూర్తి జన్మదినం గుర్తుగా పౌర్ణమి అంటారని సృష్టికి ఆధారమైన వేదాలను నాలుగు భాగాలుగా సులభ తరం చేసి అందించినందుకు వేద మహర్షి వేద వ్యాసుడుని పిలవబడతారని తెలిపారు. వ్యాసమహర్షి శ్రీ మహాభారత భాగవతం అష్టాదశ 18 పురాణాల్లో రచిం చారని ముఖ్యంగా హిందువులందరూ గ్రహించాల్సి ంది వ్యాసమహర్షి సనా తన చిరంజీవులు ఒకరైన వీరీ అవతారానికి మరణం లేదని వ్యాస పూర్ణమి పర్వదినాన జగద్గురువులు చాతుర్మాస వ్రత ప్రారంభం వేద వ్యాసును పూజతో ప్రారంభిస్తారని తెలిపారు. ఇప్పటికీ ఎప్పటికీ సృష్టిలో జీవించి ఉండే శ్రీ వ్యాసమోర్షిని గురు పౌర్ణమి రోజున అందరూ స్మరించాలని పూజించాలని వీరిని ఆరాధించాలని అంతేగాని మన ధర్మానికి సంబంధం లేని గురువులుగా భావించకూడదని ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు పిల్లలకు తెలియచేయాలని తెలిపారు. సాయిబాబా మందిరంలో గురువారం స్వామివారికి 108 కలశాలతో విగ్రహ నయనం అభిషేకం నిర్వహిస్తారని మహా పూర్ణహుతి కలశోద్వాసన మాల దీక్ష విసర్జన పండితులు ఆశీర్వచనం తీర్థప్రసాదులు ఉంటాయని అర్చకులు తెలిపారు. దేవాలయాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. గండగల పాడు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక హోమం నిర్వహించారు. ఈ హోమంలో రిటైర్డ్ ఆర్టీవో బి. రవీందర్ పద్మజా దంపతులు మరియు నల్లమోతు శ్రీనివాసరావు లక్షీ ్మదేవి దంపతులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మరియు సాయి నగర్ లోని సాయి బాబా అన్న ప్రసాద కార్యక్రమం లో మందిర చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, కోశాధికారి లగడపాటి బోస్, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మిద్దె సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, దుర్గా ప్రసాద్ ప్రారంభించారు. మహిళా కౌంటర్ ను కౌన్సిలర్ సునీత మాదవి పద్మ తదితరులు ప్రారంభించారు.

# కామేపల్లి లో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లి లోని షిరిడి సాయి బాబా మందిరం లో బుధవారం భక్తిశ్రద్ధలతో గురుపూర్ణిమ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉదయాన్నే షిరిడీ సాయిబాబా కు పంచామృత అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు.సాయి భజనలు నిర్వహించారు.ఊట్కూరు



గ్రామం కు చెందిన భక్తురాలు 108 కొబ్బరికాయ లతో అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పూజారి మొండ్రు పుల్లయ్య గురుస్వామి, మందిర చైర్మన్ యర్ర నాగార్జున రావు, ఆరుద్ర బ్రహ్మం,మొండ్రు మురళి తదితర భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్రానికి అసలైన పెట్టుబడి : మంత్రి పొంగులేటి

**రూ.4.85 కోట్లతో గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి శంకుస్థాపన**

**పేద పిల్లలకు కార్పొరేట్‌కు ధీటుగా నాణ్యమైన విద్య, వసతులు కల్పిస్తున్నామని వెల్లడి .**

**.'ఉద్దీపకం3' పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాసరెడ్డి**

ప్రభాత వార్త ఖమ్మం రూరల్

"ప్రభుత్వ విద్యా రంగంలో చదివే పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను, అత్యుత్తమ వసతులను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. విద్యార్థుల భవిష్యత్తుపై పెట్టే ఖర్చే రాష్ట్రానికి అసలైన పెట్టుబడి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.4.85 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు.

**కార్పొరేట్‌కు ధీటుగా సర్కారు బడులు**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సర్కారు బడులను నాణ్యమైన విద్యకు నిలయాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందన్నారు. గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో అదనపు వసతి గృహం, డైనింగ్ హాల్, ఆధునిక వంటగది, అదనపు తరగతి గదులు, టాయిలెట్ బ్లాక్‌లు, సోలార్ ఫెన్సింగ్, ఓవర్ హెడ్ ట్యాంక్ వంటి మౌలిక వసతులు అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. వీటి ద్వారా విద్యార్థినులకు పరిశుభ్రమైన, సురక్షితమైన విద్యా వాతావరణం లభిస్తుందన్నారు.

**చదువే జీవితాన్ని మార్చే శక్తి**

తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తుంచుకుని విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు."పేదరికం కారణంగా ఏ ఒక్కరి చదువు ఆగకూడదనేదే ప్రభుత్వ సంకల్పం. చదువు మాత్రమే మనిషి జీవితాన్ని, సమాజాన్ని మార్చగల శక్తి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను తమ సొంత పిల్లల్లా భావించి, నాణ్యమైన విద్యతో పాటు మంచి నైతిక విలువలను అందించాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు శ్రద్ధ చూపుతున్న ఐటీడీఏ అధికారులను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ రూపొందించిన 'ఉద్దీపకం3' పుస్తకాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. విద్యార్థుల చదువు పూర్తయ్యాక ఉపాధి కల్పనలో మార్గదర్శకత్వం వహించేందుకు 'వారధి' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టనున్నట్లు పీవో వెల్లడించారు. అనంతరం మంత్రి పాఠశాల విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ తహసీల్దార్ వినయ్ చంద్ర రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## మత్స్య సొసైటీ పై న్యాయ పోరాటం చేస్తా

**సొసైటీలో కాంట్రాక్టర్ వ్యవస్థ నడుస్తుంది**

**మత్స్య శాఖ అధికారుల పై కలెక్టర్ కు ఫిర్యాదు**

**గిరిజన సంఘం నాయకులు పాల్యా కోట్యా వెల్లడి**

నేలకొండపల్లి, జూలై 29 (ప్రభాతవార్త):

చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లో జరుగుతున్న అక్రమాలపై న్యాయ పోరాటం చేస్తానని మంగాపురంతండాకు చెందిన తెలంగాణ గిరిజన సంఘం నాయకులు పాల్యా కోట్యా వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో పాల్యా కోట్యా మాట్లాడుతూ చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నిబంధనలు ఉల్లంఘించి చేపల వేట కొనసాగించిందన్నారు. సొసైటీ లో కాంట్రాక్టర్ వ్యవస్థను నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానికులకు చేపలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ ఇతర ప్రాంతాలకు తరలించారని ఆరోపించారు. మత్స్య సొసైటీ పై మత్స్యశాఖ కు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదన్నారు. ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. మత్స్య శాఖ అధికారుల పై పై సమగ్ర విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువుకు ప్రభుత్వం 5.34 లక్షల చేప పిల్లలను ఉచితంగా అందించిందన్నారు. ఆ చేపల ను



మత్స్యకారులు వేట తో జీవనం సాగించాల్సి ఉండగా సొసైటీ పాలకులు కాంట్రాక్టర్ కు అప్పగించటం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఐటీవల కాంట్రాక్టర్ జరిపిన చేపల వేటలో భారీ ఎత్తున చేపలు పట్టుకున్నారని ఆయన ఆరోపించారు. జూన్ 30 తో చెరువు లీజ్ ముగిసిందన్నారు. తిరిగి మరోమారు చేపల వేట కోసం అనుమతి కోసం ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పారు. స్థానికులను అదే విధంగా మత్స్యకారులను కూడ చెరువు కట్ట వద్ద కు రాకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయటం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. సొసైటీ తో పాటు, మత్స్య శాఖ అధికారుల పై న్యాయ పోరాటం చేయనున్నట్లు ఆయన తెలిపారు. చెరువుమాధారం చెరువు పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిబోయిన సైదులు మృతి

**రైతు అంత్యక్రియలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.**

నేలకొండపల్లి, జూలై 29 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిబోయిన సైదులు అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. మృతుడు గుడిబోయిన సైదులు మృతితో మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు పితృవియోగానికి గురైనారు. మృతుడు గుడిబోయిన సైదులు కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. మృతుడు సైదులు మృతదేహానికి నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మండల కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, పసుపులేటి ఉపేందర్, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అలాగే, మంగాపురంతండా లో విద్యుదాఘాతం తో మృతి చెందిన రైతు రామదాసు అంత్యక్రియలు ఆశ్రునయనాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో మంగాపురంతండా గ్రామ సర్పంచ్ ధీరావత్ అశోకరాణి, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు బచ్చలకూరి నాగరాజు, జర్రిపోతుల అంజని, ధీరావత్ రాధా కృష్ణమూర్తి, భూక్యా చిన్న నాయక్, సీత్యా, కడియాల నరేష్, గట్టిగుండ్ల విజయ్, వంశీ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## నేడు ఫిన్లాండ్ విద్యా వ్యవస్థ పై సీఎం సమీక్ష

**సమీక్ష లో పాల్గొనున్న నేలకొండపల్లి ఎంఈఓబి.చలపతిరావు**

**ఎంఈఓ బి.చలపతిరావుకు ఘన సన్మానం**

నేలకొండపల్లి, జూలై 29 (ప్రభాతవార్త):

ఫిన్లాండ్ విద్యా వ్యవస్థ పై రాష్ట్ర బృందం జరిపిన అధ్యాయన బృందంతో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష చేయనున్నారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి జరుపనున్న ఈ సమీక్షకు ఫిన్లాండ్ ప్రతినిధి బృందంలో ఒకరైన నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు హాజరుకానున్నారు. గత ఏప్రిల్ 18



నుంచి 26 వరకు ఫిన్లాండ్ లో ఈ బృందం పర్యటించారు. బృందం ప్రతినిధిగా ఉన్న నేలకొండపల్లి ఎంఈఓ చలపతిరావును సమీక్షకు హాజరు కావాలని సీయంవో నుంచి ఉత్తర్వులు అందాయి. అక్కడి విద్యా విధానంను సీఎం కు సమీక్ష లో వివరించనున్నారు. విద్యా విధానంలో దూసుకెళ్లేందుకు అక్కడి ప్రభుత్వం తీసుకుంటున్న విధి, విధానాలను ఎంఈఓబి.చలపతిరావు వివరించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి జరుపనున్న సమీక్షలో పాల్గొనేందుకు వెళ్తున్న సందర్భంగా బుధవారం స్థానిక ఎమ్మార్సీ భవనం నందు ఎంఈఓ బి.చలపతిరావును వివిధ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో నేలకొండపల్లి మండల ఖ్యాతిని పెంచాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ ఐటిక్యాల సురేష్ కుమార్, స్వామి, మాధవ్, శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు టి.వెంగళరావు, బి.శ్రీనివాస్, తొర్తి సురేష్, కోటేశ్వరరావు, చీనా పాల్గొన్నారు.

## కొంగర లో సమగ్ర భూ సర్వే ప్రారంభం

నేలకొండపల్లి, జూలై 29 (ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వే ను బుధవారం నేలకొండపల్లి మండలం లోని కొంగర గ్రామంలో ప్రారంభించారు. భూ పంచాయతీలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వే పథకం లో భాగంగా మండలం లోని కొంగర గ్రామంను ఎంపిక చేశారు. గ్రామంలో ఉన్న భూములు ఎంత, అందులో ప్రభుత్వ భూమి ఎంత, రైతులకు చెందిన భూములు ఎంత,గ్రామ విస్తీరణం ఎంత, పట్టా భూములు, అసైన్మెంట్ భూములతో పాటు అన్ని రకాల భూములను గుర్తించనున్నారు. ఇప్పటికే గ్రామం మొత్తంకు సరి హద్దులను గుర్తించి రాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సర్వే వలన రైతుల మధ్య భూ పంచాయతీలు సమిసిపోనున్నాయి. ఈ సందర్భంగా నేలకొండపల్లి తహశీల్దార్ పి. రాంప్రసాద్ సర్వేయర్, రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. తహశీల్దార్ రాంప్రసాద్ మాట్లాడుతూ కొంగర గ్రామంలో సమగ్ర భూ సర్వే కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదనరావు, జీపీవోఅశోక్ కుమార్ పాల్గొన్నారు.



# మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్





**ఓబీ వెలికితీత నిల్**

**ఏరియాలో 65 మి.మీ వర్షపాతం నమోదు**

**నిలిచిపోయిన 24 వేల టన్నుల ఉత్పత్తి**

**17 భారీ మోటార్లతో క్వారీల నుంచి నీటిని తోడేస్తున్నాం**

**ఏరియా అధికారులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మణుగూరు ఏరియాలోని సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. పీకే ఓసీ2, పీకే ఓసీ4 గనుల్లోకి వరద నీరు భారీగా చేరడమే కాకుండా, అంతర్గత రవాణా మార్గాలన్నీ బురదమయంగా మారడంతో బొగ్గు తవ్వకాలు, ఓబీ వెలికితీత పనులు పూర్తిగా నిలిచిపోయాయి.క్వారీల్లో నిలిచిన వర్షపు నీటిని బయటకు పంపేందుకు అధికారులు వేగంగా చర్యలు చేపట్టారు. పీకే ఓసీ2లో 13 (350 హెచ్‌పీ), పీకే ఓసీ4లో 4 మోటార్లు!!మొత్తం 17 మోటార్ల ద్వారా నీటిని తోడుతున్నారు.ఏరియాలో 65 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 28న 24 వేల టన్నుల లక్ష్యానికి గానూ 24,500 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి నప్పటికీ, ఈ నెల 29న బుధవారం మాత్రం బొగ్గు ఉత్పత్తి, ఓబీ తవ్వకాలు పూర్తిగా బంద్ అయ్యాయి. దీనివల్ల సుమారు 24 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగిందని, వర్షాలు తగ్గి నీటిని పూర్తిగా తొలగించాకే పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం గనుల వద్ద ముందే తీసి నిల్వ ఉంచిన బొగ్గును రవాణా చేస్తున్నట్లు ఏరియా అధికారులు తెలిపారు.

## 36గంటలు అప్రమత్తం

**గిరిజనులకు ఐటీడీఏ పీవో హెచ్చరిక**

**భారీ వర్షాల అలర్ట్... ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక జాగ్రత్తలు**

**వాగులు-వంకల వైపు వెళ్లొద్దు... విద్యార్థుల భద్రతే తొలి ప్రాధాన్యం**

**వరదల ముప్పు... గిరిజన ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండండి**

**హెచ్‌ఎంలు, వార్డెన్లు అప్రమత్తం... విద్యార్థులపై ప్రత్యేక నిఘా**

భద్రాచలం, జూలై 29 (ప్రభాతవార్త):



రానున్న 36 గంటల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో గిరిజన గ్రామాల ప్రజలు, ఆశ్రమ పాఠశాలల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు గిరిజనులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో నివసించే గిరిజనులు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులను ముందుగానే అప్రమత్తం చేయాలని, వరద ప్రవాహం సమయంలో నదులు, వాగులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్లకుండా చూడాలని సూచించారు. రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న సమయంలో వాటిని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని హెచ్చరించారు.భారీ వర్షాల కారణంగా తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున కాచి, వడబోసిన నీటినే తాగాలని, పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రసవ సమయం సమీపించిన గిరిజన గర్భిణులను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల భద్రతపై హెడ్‌మాస్టర్లు, వార్డెన్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థులు వాగులు, వంకల వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, విద్యాసంస్థల్లో పరిశుభ్రత పాటిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ సూచించారు



## లాటరీ ద్వారా మత్స్యకారులకు ద్విచక్ర, మూడు చక్రాల వాహనాల లబ్ధిదారుల ఎంపిక

కొత్తగూడెం, జూలై 29 ప్రభాతవార్త:

ప్రధాన మంత్రి జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (పిఎంజూగా) పథకం కింద మత్స్యకారులకు అందించే ద్విచక్ర, మూడు చక్రాల వాహనాల లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో పారదర్శకంగా ఎంపిక చేశారు. జిల్లాలో ద్విచక్ర వాహనాలకు 274, మూడు చక్రాల వాహనాలకు 26 దరఖాస్తులు వచ్చాయని, జిల్లాకు 51 ద్విచక్ర, 12 మూడు చక్రాల వాహనాలు కేటాయించడంతో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి జి. శివప్రసాద్ తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం తదుపరి ప్రక్రియ పూర్తి చేసి త్వరలోనే వాహనాలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# తాలిపేరు పరవళ్లు



**ఎగువ నుండి భారీగా వరద**

**22 గేట్లు ఎత్తి 80వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల**

**వదర నీటిని అంచనా వేస్తున్న ఇరగేషన్ అధికారులు**

చర్ల, జులై 29(ప్రభాతవార్త)

తాలిపేరు ఎగువ ప్రాంతమైన చత్తీస్‌గఢ్ అటవిప్రాంతంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో తాలిపేరు మద్యతరహ ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం పెరిగింది. దీంతో ఇరగేషన్ అధికారులు అప్రమత్తం అయ్యి ప్రాజెక్ట్ కు చెందిన 26 క్రషర్ గేట్లకు గాను 22 గేట్లను 2అడుగుల మేరా గేట్లను ఎత్తి దిగువనున్న గోదావరిలోకి వరదనీటిని విడుదల చేసారు.ఎగువ ప్రాంతం లోని తాలిపేరు చింతవాగు ఉప్పొంగి ప్రవహిస్తుండంతో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది.ఉదయం 53 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసారు.నీటి ప్రవాహం పెరిగడంతో 65 వేల క్యూసెక్కుల నీటిని వదిలారు. సాయంత్రానికి మరింత ఉధృతం కావడంతో మరో రెండు గేట్లను ఎత్తి 84వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. తాలి పేరు దోబూచులాడు తుండటంలో ఇరగేషన్ అధికారులు ప్రాజెక్ట్ వద్దనే ఉండి ఎప్పటికప్పుడు వరదనీటిని అంచానా వేస్తు అందుకు అదు ననుగుణంగా చర్యలు చేపడుతున్నారు. తాలి పేరు డిఈ తిరుపతి ఏఈ సంపత్ లు అక్కడే ఉండి సిబ్బందికి తగు సూచనలు చేస్తున్నారు. వరద ప్రవాహం పెరిగితే గేట్లు మరింత పైకి ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తామని తెలిపారు.

## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు మిసిర్ బెస్రా అరెస్టు

**అనుచరులు గౌరవ్ హోస్దా మోచూతో సహ**

**ఝార్ఖండ్ లోని ధన్బాద్ గిరిడి జిల్లా సరిహద్దులోకి అదుపులోకి తీసుకున్న ఝార్ఖండ్ పోలీసులు**

చర్ల, జులై 29, ( ప్రభాతవార్త )

మావోయిస్టు కేంద్ర కమిటీలో ఉన్న ఒకే ఒక్క సభ్యుడు మిసిర్ బెస్రాను ఝార్జండ్ పోలీసులు సిఆర్పిఎఫ్ సిబ్బంది కి చేతికి చిక్కాడు.ఆపరేషన్ కగార్ చేపట్టిన నాటి నుండి ఆయన ఆయన అనుచరులకోసం ఝార్ఖండ్ పోలీసులు గత రెండు సంవత్సరాలుగా విశృత సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.కేంద్ర కమిటీలో ఉన్న 40 మంది సభ్యుల్లో చాలా మంది లొంగిపొగా మరికొందరు ఎన్ కౌంటర్లలో మరణించారు.కమిటీలో గణపతి మిసిర్ బెస్రానే ఉండగా వీరిద్దరి ఆచూకి కోసం కేంద్ర రాష్ట్ర బలగాలు ఆపరేషన్ చేపట్టాయి.ఝార్జండ్ రాష్ట్రంలోని వెస్ట్ సింగ్ భూమ్ జిల్లాలో మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉండటంతో ఆ జిల్లాను మావోయిస్టు ప్రభావిత జిల్లాగా కేంద్రం ప్రకటించింది.బెస్రా అతని అనుచరులు గౌరవ్ హస్ధా మోచు మరికొంత మంది కోసం గత కొంతకాలంగా భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో సిఆర్పిఎఫ్ బలగాల వత్తిడి ఎక్కువ అవ్వడంలో 16 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపొగా భుదవారం బెస్రాను ఆయన అనుచరులు గౌరవ్ హస్ధా మోచూలను ధన్ బాధ్ గిరిడి జిల్లాల సరిహద్దులో భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి.పట్టుబడిని మోస్టు వాండెట్ మావోయిస్టు నేత బెస్రా పై కోటి రూపాయల రివార్డు ఉంది.ఆపరేషన్ కగార్ చేపట్టిన కేంద్ర ప్రభుత్వం మార్చి31 నాటికి మావోయిస్టు రహిత దేశం చూస్తారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించి అందుకు అనుగుణంగా అడుగులు వేయడంతో మావోయిస్టుల నిర్మూలన సాద్యం అయ్యింది.మావోయిస్టు రహిత భారత్ అని కేంద్ర ప్రకటించి విజయం సాదించినా కేంద్ర కమిటిలో ఉన్న బెస్రా గణపతి ఆచూకి తెలియకపొవడం కొంత వెలితిగా అనిపించింది.ఇప్పుడు మిసిర్ బెస్రా పట్టుబడటంతో గణపతి ఆచూకి కోసం కేంద్ర ఇంటిలిజెన్సీ నిఘా విబాగం గణపతిపై మరింత ఫోకస్ పెట్టనున్నారు..కాగా చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో అక్కడక్కడగా మావోయిస్టుల ఉణికి వినిపిస్తుండటంలో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు సమాచారం మావోయిస్టుల డంప్ లు ఐఈడిల కోసం దండకారణ్యంలో నిరంతరం ఆపరేషన్ కొనసాగుతుంది.

## సత్తుపల్లిసింగరేణిలో నిలిచిపోయిన 50 వేల టన్నుల బొగ్గు

**2 లక్షల60 వేల క్యూబిక్ మీటర్ల ఓబికి అంతరాయం**

సత్తుపల్లి జూలై 29 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావం మూలంగా సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జేవిఆర్ ఓపెన్ కాస్ట్, కిష్టారం ఓపెన్ కాస్ట్ గనులలో వర్షపు నీరు చేరటం మూలంగా 50వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా, రెండు లక్షల అరవై వేల క్యూబిక్ మీటర్ల (ఓబి) కి తీవ్ర అంతరాయం ఏర్పడింది. మంగళవారం రాత్రి నుంచి తుఫాన్ ప్రభావము మూలంగా కురుస్తున్న వర్షానికి పై రెండు ఓపెన్ కాస్ట్ గనులలో నీరు చేరటం మూలంగా బొగ్గు ఉత్పత్తికి, ఓవర్ బర్డెన్ ( ఓబీకి) తీవ్ర అంతరాయం ఏర్పడింది. జేవియర్ ఓపెన్ కాస్ట్ లో ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే 40 వేల టన్నుల బొగ్గు, రెండు లక్షల క్యూబిక్ మీటర్లఓవర్ బర్డెన్ కు తీవరాంతరాన్ని ఏర్పడింది. కిష్టారం ఓపెన్ కాస్ట్ లో రోజువారి ఉత్పత్తి అయ్యే 10,000 వేల టన్నుల బొగ్గు కు, 60 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ కు అంతరాయం ఏర్పడినట్లు కిష్టారం, ప్రాజెక్టు అధికారి, జే వి ఆర్ ఓసి ఇన్చార్జ్ సునీల్ వర్మ తెలిపారు. వర్షం ప్రభావం మూలంగా వాహనాలు ఎక్కడకక్కడే నిలిచిపోయాయి. ఓసి లో చేరిన నీటిని పైపుల ద్వారా బయటికి తీపిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి సునీల్ వర్మ తెలిపారు.

# ఏన్కూరులో శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు.

**శ్రీ షిరిడి సాయిబాబాకు అభిషేకాలు..పూజలు.**

**.శ్రీ షిరిడి సాయిబాబాకు గజమాలలతో..**

**వివిధ పుష్పాలతో విశేష అలంకరణ.**

*ఏన్కూరు, జూలై 29, ప్రభాత వార్త :*

గురు పౌర్ణమి..వ్యాస పూర్ణమి..మనకు విద్యా బుద్ధులు నేర్పి..సన్మార్గులుగా తీర్చిదిద్ది ఓ మంచి పౌరుడిగా తయా రు చేయడంలో గురువు పాత్ర ఎనలేనిది..ఆయనకు కృతజ్ఞతగా నిర్వహించేదే గురు పౌర్ణమి..ఇక వేద కాలపు సం స్కృతి నంతా నాలుగు వేదాలలో సంకలనం చేసిన వేద వ్యాసుడిని స్మరించుకునేదే ఈ రోజునే..మండల కేంద్ర మై న ఏనుకూరులో శ్రీ నాగ శివ సాయి నగర క్షేత్రంలో వేం చేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరము నందు..గురు పౌర్ణమి ఉత్స వాలు సందర్భంగా పూజలు..వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.తెల్లవారు జామున ఉదయం 5:00 గంటలకు సుప్రభాతం..కాగడ హారతి..ఉదయం 6:00 గంటలకు సాయిబాబా మందిరాన్ని శుద్ధి చేసి విఘ్నే శ్వర స్వామి పూజతో..శ్రీ షిరిడి సాయిబాబాకు వేద పండితులు.. పంచామృ తాలు..పాలాభిషేకం..చక్కెరభిషేకం..పె రుగాభిషేకం.. తేనేభిషేకం. .నెయ్యిభిషేకంతో పాటు..వివిధ రకాలతో కూడిన పండ్ల రసాలతో శ్రీ షిరిడి సాయి బాబా కు భక్తుల సమక్షంలో అభిషేకాలు నిర్వహించారు.అనంతరం శ్రీ షిరిడి సాయిబాబాకు ప్రత్యేకంగా గజమాలలతో.. వివిధ రకాల పుష్పాలతో విశేష అలంకరణ అలంకరించారు.భక్తులచే సామూహిక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు.ఉదయం 8:00 గంటలకు సహస్రనామార్చన. .మధ్యాహ్నం 12 :00గంటలకు మధ్యాహ్న సంధ్య హారతి..శే జా హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీ షిరిడి సాయిబాబాను దర్శించుకున్న భక్తులతో మంది రం అంతా కిక్కిరిసిపోయింది.శ్రీసాయి..జయ జయ సాయి..సాయిరాం నినాదాలతో మందిరం ప్రాంగణం అంతా మారు మ్రోగిపోయింది.వివిధ రకాల ప్రత్యేక పుష్పాలతో శ్రీ షిరిడి సాయిబాబా వారిని వేద పండితులు అలంకరిం చారు.వేదపండితులు అర్చనలు..గోత్ర నామాలు..పూజలు..కుటుంబ సమేతంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఉద యం నుండి..మధ్యాహ్నం వరకు భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబా దీవెనలు అందుకుని తీర్థ ప్రసాదా లు స్వీకరించారు.మధ్యాహ్నం గం :12 :30 నిమిషాలకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సం దర్భముగా మందిరం వేదపండితులు మాట్లాడుతూ..శ్రీ గురుదత్త స్వామి..శివ దత్త సాయిబాబా భక్తుల కోరికలను నెరవేర్చే కరుణామూర్తుగా ప్రసిద్ధి చెందారని..గురు పౌర్ణమి రోజున స్వామివారిని శ్రద్ధలతో దర్శించి ప్రత్యేక పూజ ల్లో పాల్గొంటే ఆధ్యాత్మిక శాంతి..ఐశ్వర్యం..ఆరోగ్యము..సకల శుభాలు కలుగుతాయని



వేదపండితులు తెలిపారు. సాయంత్రం 5:00గంటలకు సంధ్య హారతితో శ్రీ షిరిడి సాయిబాబాను పల్లకిలో ఉంచి పురవీధుల్లో ఊరేగింపుగా చే స్తూ కోలాట నృత్యా లతో..మేళ తాళాలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు మేడూరి రంగా చా ర్యులు,మేడూరి కిరణ్ కుమార్,కిషోర్ కుమార్,శిరిడి సాయిబాబా మందిరం వ్యవస్థాపకులు ఆవుల నరసయ్య, మందిర నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం.. అంతకు మించింది మరొకటి లేదు.

**వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**

**ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.**

**చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల..జాగ్రత్తలు వహించాలి.**

**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నంద్యాల బాలకృష్ణ.**

*ఏన్కూరు,జూలై 29, ప్రభాతవార్త :*

ఆరోగ్యమే మహాభాగ్యం..అంతకు మించింది..మరొకటి లేదని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ సక్తులను కలిగి ఉం డాలని..ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నంద్యాల బాలకృష్ణ సూచించారు. ఈ సందర్భంగా నంద్యాల బాలకృష్ణ విలేఖులతో మాట్లాడుతూ..వర్షాకాలంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.వర్షాకాలంలో వాతావరణం లో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా..డెంగ్యూ..టైఫాయిడ్..వైరల్ ఫీవర్..డ యేరియా..చికెన్ గున్యా..వంటి వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని ఆయన తెలిపారు.ఇంటి పరిసరాలను ప్రతి రోజు పరిశుభ్రముగా ఉండే విధంగా చూసుకోవాలని ఆయన కోరారు.ముఖ్యం గా వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి సారించాలని ఆయన సూచించారు.ఆరోగ్యం కాపాడుకోవడానికి కాచి వడపోసిన నీటిని..తీసుకోవడం మంచిదని ఆయన సూచించారు.దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరా రు.ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ.. బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చేయాలని ఆయన అ న్నారు.సీజనల్ పట్ల అప్రమత్తంగా ఉండి..ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అయన అన్నారు.వర్షాకాలంలో ఇంటి పరి సర ప్రాంతాలలో గడ్డి..పిచ్చి చెట్లు..చెత్తాచెదారం లేకుండా..ఎప్పటికప్పుడు తొలగిస్తూ..నీరు నిల్వ కుండా ఉండేలా జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు.వర్షాకాలంలో నీటి నిల్వలతో మురుకు నీరు చేరి దోమలు..ఈగలు ప్రబ లే ప్రమాదం ఉందని వీటి వల్ల తినే ఆహారం కలుషితంగా మారి అనేక వ్యాధులు సోకేప్రమాదం ఉందని ఆయన హె చ్చరించారు.అంతే కాకుండా ఇంటి పరిసర ప్రాంతాలలో..పాత టైర్లలో..తాగి పడేసిన కొబ్బరి బోండాలలో..పూల కుండీలలో..నీటి డ్రమ్ముల్లో..గాబుల్లో నీటి నిల్వలు లేకుండా ప్రతి ఒక్కరూ చూసుకోవాలని ఆయన అన్నారు.నీరు నిల్వ ఉన్నచోట..నీళ్ల వల్ల దోమలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని..వాటి వల్ల బోదకాలు..విష జ్వరాలు వి జృంభిస్తాయని ఆయన వివరించారు.మనము తినే తాజాగా ఉంటే కూరగాయలు..పౌష్టికాహారాన్ని అందించే ప్రతి వంటకాలను ఏ పూటకు ఆ పూటే వంట చేసుకుని వేడివేడిగా



భుజించాలని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రతను..రెండు పూటలా స్నానాన్ని చేసుకొని..ఉతికిన బట్టలను ధరించాలని ఆయన సూచించారు.ఆ రోగ్యంగా ఉండేందుకు ఆహారాన్ని భుజించే ముందు..రెండు చేతులను సబ్బుతో గాని..డెటాల్ హ్యాండ్ వాష్ తో గా ని శుభ్రంగా కడుక్కున్న తరువాతనే ఆహారాన్ని భుజించే విధంగా అలవాటు చేసుకోవాలని..ప్రతి ఒక్కరూ ఈ విష యాన్ని విధిగా పాటించాలని ఆయన అన్నారు.రోగాలను దరిచేరినీయకుండా ప్రతి ఒక్కరూ ఉదయం..సాయంత్రం వేళల్లో వ్యాయామాన్ని..వాకింగ్..యోగా ఆసనాలు..వంటివి అలవాటు చేసుకుని దీర్ఘకాల వ్యాధులు రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్త లు తీసుకోవాలని ఆయన అన్నారు.శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు..అధికంగా వచ్చే ప్రమాదం ఉన్నందున రద్దీగా ఉండే ప్రదే శాలకు వెళ్లొద్దని ఆయన అన్నారు.దోమలు దరి చేరకుండా..దోమ నిరోధకాలు..దోమతెరలు వాడాలని ఆయన తె లిపారు.ఎట్టి పరిస్థితుల్లో తడిసిన దుస్తులను ధరించవద్దని ఆయన అన్నారు.చిన్నపాటి జ్వరం వచ్చినా గాని..ఆ సుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని ఆయన కోరారు.ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల ఈ సమయంలో పిల్లల ఆ రోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహ న కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి గురుజ్యోతి నేషనల్ అవార్డు లభ్యం, ఘన సన్మానం

*నేలకొండపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి గురు జ్యోతి నేషనల్ అవార్డు లభించింది. విశాఖపట్నంకు చెందిన గ్లోబల్ ఫౌండేషన్ వారు గుగ్గిళ్ళ దివ్యమూర్తి ప్రతిభను గుర్తించి ఇప్పటివరకు




1500 ల మోటివేషన్ స్పీచ్ లు ఇచ్చినందుకు గాను ఈ అవార్డును ఇస్తు న్నట్లు ప్రకటించారు. బుధవారం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ పోలె కమలాకర్చేతుల మీదుగా డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీత గుగ్గిళ్ళ దివ్యమూర్తికి తహసీల్దార్ పోలె కమలాకర్, రెవెన్యూ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్య మూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తనకు లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు తనకు 79 అవార్డులు వచ్చాయని, 143 వేదికల మీద సన్మానం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, అపరమేధావి అభిమానుల సంఘం అనంతగిరి మండల అధ్యక్షులు మద్దెల నాగేంద్రబాబు, ఆర్. ఐ వెంకటనగేష్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ ్మప్రసాద్, ఎఫ్టిఎస్ గణేష్, అనంతగిరి జిపిఓ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న.. దేశం, రాష్ట్రంతో పాటు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు సుబిక్షంగా ఉండాలి..

## గిరి ప్రదక్షణలో ఓడితల ప్రణవ్.. కోటి మొక్కులు..

*జమ్మికుంట/ హుజురాబాద్ , ప్రభాతవార్త:*

దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు సమృద్ధిగా వర్షాలు కురసి పాడి పంటలతో సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలంటూ కొండగట్టు అంజన్నకు బుధవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో పాటు కలిసి కొండగట్టు అంజన్న గిరిప్రదక్షిణ చేసారు. పరమ దైవ భక్తుడైన ఓడితల ప్రణవ్ రెండు రోజులుగా జోరు కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కొండగట్టులో సాగిన గిరి ప్రదక్షిణలో ఆయన వెంట నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొనడం గమనార్హం. ఈ సందర్భంగా ఓడితల ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, యావత్తు రైతులు ఎల్‌నినో నుండి బయట పడాలని పాడి పంటలతో రాష్ట్రం సుబిక్షంగా ఉండాలని కొండగట్టు అంజన్నకు కోటి మొక్కులు మొక్కినట్లు ఓడితల ప్రణవ్ వెల్లడించారు. వర్షం కురుస్తున్నప్పటికి ఆంజనేయస్వామి.. శ్రీ సీతరామచంద్రస్వామి నామస్మరణతో పాటు గురుపౌర్ణమి సందర్భంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులు, ఆదిశంకర చార్యులు వంటి జగద్గురుల నామస్మరణతో గిరి ప్రదక్షిణ సంతోషంగా జరిగిందన్నారు. కొండగట్టు ఆంజనేయాస్వామి ఆశీస్సులు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలపై సర్వకాల సర్వ వ్యవస్థల యందు ఉండాలని భగవంతున్ని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.

# చినుకు బడితే చిత్తడే అలా దర్శనమిస్తున్నాయి వైరాలోని కొన్ని రహదారులు

**బురదమయంగా మారిన పాత కూరగాయల మార్కెట్ రోడ్**

**శంకుస్థాపనకే పరిమితమైన రోడ్లు పరిస్థితి ప్రభుత్వాలు**

**మారిన మారని రోడ్ల స్థితిగతులు**

*వైరా టౌన్ జూలై 29 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న పాత కూరగాయల మార్కెట్ రోడ్డు అధ్వాన్నంగా మారి ప్రజలకు నిత్య నరకయాతనగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డంతా బురదమయంగా మారడంతో కాలినడకన వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఎవరు జారిపడతారోనన్న భయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ నడవాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు ఈ రోడ్డుపై నడవడానికి భయపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా బురదలో నడుస్తూ యూనిఫాంపై మట్టి చిందడం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక వ్యాపారులు, ప్రజలు కూడా ప్రతిరోజూ ఇదే సమస్యను ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా ఈ రోడ్డుకు మాత్రం మోక్షం కలగడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. శంకుస్థాపనలు చేసి మర్చిపోతున్న నాయకులు అధికారులు ఇకనైనా ఈ పరిస్థితిని. ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ఈ రహదారిని వెంటనే అభివృద్ధి చేసి, బురద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వైరా




మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డును చూస్తేనే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. ఇకనైనా సంబంధిత అధికారులు గానీ పాలకులు గానీ ఎలా స్పందిస్తారు వేచి చూడాలి మరి.

## ఇంటింటా ఇంకుడు గుంతలు

**ప్రభుత్వం నుంచి రూ.6,500 ప్రోత్సాహకం**

**దరఖాస్తులకు ఆహ్వానం**

భద్రాచలం అర్బన్ , జూలై 29( ప్రభాతవార్త ):

భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించడం, వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన "జలసిరి" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇంకుడు గుంత నిర్మాణానికి ప్రభుత్వం రూ.6,500 నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తోంది. ఇందుకోసం ఇంటి వద్ద 4 అడుగులు !! 4 అడుగుల స్థలం ఉండాల్సి ఉంటుంది. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడం ద్వారా భూగర్భ జలాల నిల్వలు పెరిగి, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడంలో ఈ కార్యక్రమం కీలకంగా ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ఈ పథకంపై ఆసక్తి ఉన్న వారు తమ ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు తమ బంధువులు, మిత్రులకు కూడా ఈ పథకం గురించి తెలియజేసి భూగర్భ జలాల సంరక్షణలో భాగస్వాములు కావాలని అధికారులు కోరారు.

## వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.7,500 కరువు భత్యం ఇవ్వాలి

**భద్రాద్రిని కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్**

**ఆగస్టు 10న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఏఐపీకేఎంఎస్ పిలుపు**

భద్రాచలం, జూలై 29 (ప్రభాత వార్త):




వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, కరువు భత్యంగా ప్రతి నెల రూ.7,500 చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరింది.బుధవారం భద్రాచలంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గోకినపల్లి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యదర్శి జాటోతు కృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనులు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉపాధి లేక అనేక మంది వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.12 వేల జీవన భృతి అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 3 నుంచి మండల, డివిజన్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పిస్తామని, ఆగస్టు 10న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం డిమాండ్లను నెరవేర్చకపోతే ఆగస్టు 20 తర్వాత ప్రత్యక్ష ఆందోళనలకు వ్యవసాయ కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు నాయిని రాజు, చింతకాయల సరళ, వెంకటమ్మ శాస్త్ర, బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటే కఠిన చర్యలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

బాల కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటే కఠిన చర్యలు చేపడతామని దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య హెచ్చరించారు మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో బాల కార్మికులతో పని చేయించుకుంటున్న పలు షాపుల యజమానులపై బుధవారం కేసులు నమోదు చేశారు బాల కార్మికులతో పని చేయించుకుంటే బాల కార్మిక నిరోధక చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు

# చిన్న నిర్లక్ష్యం... పెద్ద ప్రమాదం

**వర్షాకాలంలో విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండండి....**

**మీ ప్రాణ భద్రతే మా ప్రాధాన్యం**

**కొత్తగూడెం సూపరింటెండింగ్ ఇంజనీర్ మహేందర్**

కొత్తగూడెం, జూలై 29 ప్రభాతవార్త:

వర్షాకాలంలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు, భారీ వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం ఆపరేషన్ సర్కిల్ టీజీఎన్పిడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కల మహేందర్ సూచించారు. విద్యుత్ మన జీవితానికి అత్యంత అవసరమైన శక్తి అయినప్పటికీ, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. గృహ వినియోగదారులు, రైతులు, విద్యార్థులు, పశువుల కాపరులు, ప్రజలందరూ విద్యుత్ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వర్షం కురుస్తున్న సమయంలో తడిసిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్టే వైర్లు, తెగిపోయిన లేదా వేలాడుతున్న విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని తెలిపారు. ఉరుములు, మెరుపులు సంభవిస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడకుండా, బహిరంగ ప్రదేశాల్లో సంచరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడి చేతులతో స్విచ్‌లు, ప్లగ్‌లు, మీటర్ బోర్డులు లేదా ఇతర విద్యుత్ పరికరాలను తాకరాదని, నాణ్యమైన ఎర్తింగ్‌తో పాటు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన విద్యుత్ పరికరాలనే వినియోగించాలని సూచించారు. పాడైన వైర్లను వెంటనే మార్చించి, విద్యుత్ మరమ్మతులు అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్‌తో మాత్రమే చేయించాలని తెలిపారు. రైతులు వ్యవసాయ మోటార్లు, స్టార్టర్లు, పంపుసెట్లకు సరైన ఎర్తింగ్ చేయించుకోవడంతో పాటు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు మార్చడం, ఏబీ స్విచ్‌లు ఆపరేట్ చేయడం వంటి పనులు స్వయంగా చేయరాదని సూచించారు. విద్యుత్ లైన్ల కింద ఇనుప పైపులు ఎత్తేటప్పుడు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు నడిపేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యవసాయ భూముల్లో ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. పిల్లలను విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్ బోర్డుల వద్ద ఆడనివ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులను విద్యుత్ స్తంభాలు లేదా ట్రాన్స్‌ఫార్మర్లకు కట్టరాదని సూచించారు. విద్యుత్ షాక్‌కు గురైన వ్యక్తిని నేరుగా తాకకుండా, విద్యుత్ ప్రసారం చేయని వస్తువులతో వేరు చేసి వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేసి వైద్య సహాయం అందించాలని తెలిపారు. కొత్త భవనాల నిర్మాణంలో విద్యుత్ లైన్లకు కనీసం 1.2 మీటర్ల భద్రతా దూరం పాటించాలని సూచించారు. తెగిపోయిన విద్యుత్ తీగలు లేదా ఇతర లోపాలు కనిపించిన వెంటనే టీజీఎన్పిడిసిఎల్ టోల్‌ఫ్రీ నంబర్ 1912కు సమాచారం అందించాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ విజ్ఞప్తి చేశారు. "విద్యుత్‌తో అప్రమత్తంగా ఉండండి... సురక్షితంగా జీవించండి... సురక్షితంగా వ్యవసాయం చేయండి" అని ఆయన పిలుపునిచ్చారు.

## పాపకొల్లులో పేకాట

**స్థావరంపై పోలీసులు దాడి**

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 29:

మండల పరిధిలోని పాపకొల్లు గ్రామ పంచాయతీ భీమ్లా తండాలో విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై జీనత్ కుమార్, సిబ్బంది పేకాట స్థావరంపై బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ1,300లు, ఒక సెల్ ఫోన్‌స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, అటువంటి సంఘటనలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్సై ప్రజలను కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, జూలై 29, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎంపిడివో డా.లెక్కల అరుంధతి మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తొగర్రాయి హైస్కూల్‌లో బుధవారం భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త వంగ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 9మంది బాలికలకు ఐదుగురు బాలులకు సైకిళ్లు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి దాతలను నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దూర ప్రాంతాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఇబ్బందులు కలగకుండా సైకిళ్లను అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, ఉదయం అల్పాహారం, పాఠ్యపుస్తకాలు, దుస్తులు ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు దీటుగా పనిచేస్తారన్నారు. సర్కారు పాఠశాలలో సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తామన్నారు. మౌళిక వసతులు కల్పించే విధంగా చేస్తామన్నారు. గత సంవత్సరం పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రథమ స్థానం, ద్వితీయ, తృతీయ స్థానం వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రాస రమచేరాలు, పెండ్లి వెంకటేశ్వర్లు, మేరేదుగొండ శ్రీమాలత రాజేశ్వరచారి, ఉపసర్పంచ్ బూసాని రాజు, పాఠశాల చైర్మన్, నల్ల శాంత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు నల్లబెల్లి మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశం

నల్లబెల్లి, జూలై 29, ప్రభాతవార్త

రేపు అనగా శుక్రవారం 31వ తేదీన నల్లబెల్లి మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మండల ఇన్చార్జి అభివృద్ధి అధికారి అంబాల శ్రీనివాసరావు, మండల పంచాయతీ అధికారి రవి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం 1:00 కు వరంగల్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఆదేశానుసారము ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో 29 గ్రామపంచాయతీల సర్పంచుల తో పాటు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని వారు కోరారు. జిల్లా అధికారుల సమక్షంలో మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన ఈ ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శిగా సి.వై. పుల్ల

ఖమ్మం అర్బన్ జూలై 29 (ప్రభాత వార్త )

సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శిగా సి.వై. పుల్లయ్యను ఏకగ్రీవంగా మంగళవారం జరిగిన ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో ఎన్నుకున్నారు. ఇప్పటి దాకా జిల్లా కార్యదర్శిగా కొనసాగిన గోకినేపల్లి వెంకటేశ్వరరావు పై కమిటీల బాధ్యతల రీత్యా, కొంత అనారోగ్యం రీత్యా తను జిల్లా బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. ఆ స్థానంలో సుదీర్ఘకాలంగా ఉ ద్యమంలో కొనసాగుతున్న, విద్యార్థి, యువజన, ప్రజా ఉద్యమాలలో 3 దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న సి.వై. పుల్లయ్యను రాష్ట్ర బాధ్యుల సమక్షంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.అలానే జిల్లా కమిటీ సమావేశం జిల్లాలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న పరిస్థితులను చర్చించింది. జిల్లాల ప్రజా ఉద్యమ నిర్మాణానికి అనేక కార్యక్రమాలు తీసుకున్నది. (ప్రెస్మీట్లో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర నాయకులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు, రామయ్య,జాన్సీ,,అశోక్, గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, బందెల వెంకయ్య,శోభ పాల్గొన్నారు.

